జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 18 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 291 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

- రాహుల్ గాంధీ కులం, మతం గురించి బీజేపీ ప్రశ్న... మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం
- కులగణనను తప్పుపట్టిన బీజేపీ నేతలు
- నరేంద్ర మోదీ కులంపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- రాహుల్ గాంధీ కులం, మతమేమిటో చెప్పాలని బీజేపీ నేతల నిలదీత

2

## ఫామ్ ప్లాట్ల కొనుగోలుపై కీలక సూచన

- అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఇబ్బందిపడాల్సి వస్తుందని హెచ్చరిక
- ఫామ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేధం ఉందన్న రంగనాథ్
- లక్ష్మీగూడలో ఫామ్ ప్లాట్ల పేరిట లేఔట్ చేసి అమ్ముతున్నారని ఫిర్యాదులు వచ్చాయని వెల్లడి

2

# అర్హులందరికీ రేషన్ కార్డులు



- కొత్త రేషన్‌కార్డుల జారీ ఆపోద్దు
- కొత్త రేషన్ కార్డులు.. అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలి
- అందుకు అవసరసమైన ఏర్పాట్లను వెంటనే చేయాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో త్వరితగతిన ఈ ప్రక్రియను ప్రారంభించాలి
- గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా అవగాహన కల్పించాలి

ప్రజా జ్యోతి హైదరాబాద్

తెలంగాణలో నూతన రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాల్సిందే అని సీఎం స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి... ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈరోజు (సోమవారం) సీఎం రేవంత్ రెడ్డి సివిల్స్ సప్లైస్ శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సివిల్ సప్లైస్‌కు సంబంధించిన ఉన్నతాధికారులతో పాటు ఆ శాఖ మంత్రి - మిగతా 2లో



## ఆ వ్యాఖ్యలతో మాకేంటి సంబంధం

- కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి జై రాం రమేష్
- అది శామ్ పిట్రోడో వ్యక్తిగత అభిప్రాయం
- దానితో పార్టీకి సంబంధం లేదు
- శామ్ పిట్రోడో చేసిన వ్యాఖ్యలు పార్టీపై ఎటువంటి ప్రభావం చూపదు

2

# గృహజ్యోతి లబ్ధిదారులకు 'సర్దుబాటు' షాక్



- జీరో బిల్లు రావాల్సిన చోట రూ.వేలల్లో
- బిల్లుల జారీలో సిబ్బంది జాప్యం
- 200 యూనిట్లు దాటుతున్న కరెంటు బిల్లు
- వాపోతున్న ప్రజలు

ప్రజా జ్యోతి హైదరాబాద్

హైదరాబాద్ నార్సింగికి చెందిన ఓ వ్యక్తికి ఈ నెల 3న గృహజ్యోతి బిల్లు వచ్చింది. 30 రోజులకు 196 యూనిట్లు వాడినట్లు ఉంది. ఇది జనవరి బిల్లు. ఆ నెలలో 31 రోజులకు సర్దుబాటు చేశారు. దీంతో సగటు నెల యూనిట్లు 203 యూనిట్లు అయ్యాయి. గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల వరకే సున్నా బిల్లు వర్తిస్తుంది. ప్రస్తుతం 200 యూనిట్లు దాటడంతో ఆ వ్యక్తికి రూ.1140 బిల్లు వచ్చింది. అధికారులను - మిగతా 2లో

## కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల తాకిడి

- 52 కోట్ల మంది పుణ్య స్నానాలు
- ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళాకు రికార్డుస్థాయిలో భక్తులు
- జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా
- ఈ నెల 26 వరకు కొనసాగనున్న ఆధ్యాత్మిక కార్యక్రమం

2



## అమెరికా నుంచి మూడో విమానం

- అమృత్‌సర్‌కు 112మంది భారతీయులు
- అమెరికా నుంచి అమృత్‌సర్‌కు చేరిన 112మంది భారతీయులు
- ఇది మూడో విమానం
- సంకెళ్లు వేసే తీసుకొచ్చారని వలసదారుల ఆవేదన

2




## కాంగ్రెస్ నుంచే బీసీ ముఖ్యమంత్రి అవుతాడు



టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్.

- ఈ ఐదేళ్లు రేవంత్ రెడ్డే తెలంగాణకు సీఎంగా ఉంటారు
- ఏదో ఒక రోజు తెలంగాణ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని కూడా చూస్తాం

ప్రజా జ్యోతి హైదరాబాద్


టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఏదో ఒక రోజు కాంగ్రెస్ నుంచి ఒక బీసీ ముఖ్యమంత్రి అవుతాడన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. ఈ ఐదేళ్లు రేవంత్ రెడ్డే తెలంగాణకు సీఎంగా ఉంటారని వ్యాఖ్యానించిన మహేష్ గౌడ్.. ఏదో ఒక రోజు తెలంగాణ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని కూడా చూస్తామన్నాను. అది కూడా కాంగ్రెస్ నుంచే బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతాడని వ్యాఖ్యానించారు. అదే సమయంలో కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ముస్లింలకు వ్యతిరేకంగా మాట్లాడటం కరెక్టా అని ప్రశ్నించారు మహేష్ గౌడ్. దశాబ్దాలు దేశంలో అధికారంలో - మిగతా 2లో

# ఢిల్లీ సీఎం అభ్యర్థిపై వీడని ఉత్కంఠ

- ఫిబ్రవరి 20న ప్రమాణస్వీకారం!
- ఫిబ్రవరి 19న ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశం
- 20న ప్రమాణ స్వీకారం చేసే అవకాశం

ప్రజా జ్యోతి న్యూఢిల్లీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు సన్నాహాలను ముమ్మరం చేయనుంది. ఢిల్లీ కొత్త %జవీ% ప్రమాణం ఈనెల 20న ఉంటుందని బీజేపీ వర్గాలు తెలిపాయి. పార్టీ నేతను ఎన్నుకునేందుకు ఈనెల 19న బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ జాతీయ కార్యదర్శుల సమక్షంలో శాసనసభాపక్ష సమావేశాన్ని సోమవారమే నిర్వహించాలని తొలుత భావించినా తర్వాత వాయిదావేశారు. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సీఎం రేసులో - మిగతా 2లో





## పార్లమెంటులో అబద్ధం చెప్పిన ఎంపీ..

# ఫైన్ విధించిన కోర్టు

ఇండియాలో పలువురు నేతలు ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు చేయడం సర్వసాధారణం. అదే పార్లమెంటులో అబద్ధపు ఆరోపణలు చేస్తే మాత్రం తీవ్రంగా పరిగణిస్తారు. కానీ ఇలాంటి అబద్ధపు ఆరోపణలు పార్లమెంటులో చేయడం ఇతర దేశాల్లో నేరంగా పరిగణిస్తారు. ఈ క్రమంలోనే సింగపూర్‌లో భారత సంతతికి చెందిన ప్రతిపక్ష నేత ప్రీతమ్ సింగ్‌ను పార్లమెంటరీ కమిటీ ముందు అబద్ధం చెప్పిన ఆరోపణలపై కోర్టు దోషిగా నిర్ధారించింది. దీనికి సంబంధించి ఆయనకు 14,000 సింగపూర్ డాలర్లు (దాదాపు 9 లక్షల రూపాయలు) జరిమానా విధించింది.



**జైలు శిక్ష లేదా..**

సింగపూర్ రాజ్యాంగం ప్రకారం ఒక ఎంపీ పార్లమెంటులో అబద్ధం చెప్పినట్లైతే ఆయనకు కనీసం ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తారు. లేదంటే కనీసం 10,000 సింగపూర్ డాలర్ల జరిమానా విధించబడుతుంది. ఈ విధంగా శిక్ష పొందిన ఎంపీ తన సీటును కూడా కోల్పోయే ఛాన్సుంది. దీంతోపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడు అవుతారు. అయితే ఈ ఎంపీకి జరిమానా తక్కువ ఉండటం వల్ల వచ్చే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేసేందుకు ఛాన్స్ ఉందని అక్కడి ఎన్నికల సంఘం తెలిపింది. దీంతో ఈ కఠినమైన శిక్ష నుంచి భారత సంతతి సింగపూర్ ఎంపీ తప్పించుకోగలిగాడు. దీంతోపాటు ఆయన వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేయవచ్చు.

**ఇండియాలో మాత్రం..**

సింగపూర్‌లో 48 ఏళ్ల మాజీ వర్కర్స్ పార్టీ ఎంపీ రయీస్ ఖాన్‌పై ఆయన 2021లో తప్పుడు ఆరోపణలు చేసినట్లు ఒప్పుకున్నాడు. ఈ విషయంపై పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు ప్రారంభించి, ఆయన అబద్ధపు ఆరోపణలు చేశారని నిర్ధారించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్లమెంట్లలో అబద్ధం చెప్పిన విషయంలో రూల్స్ వేర్వేరుగా ఉన్నాయి. భారతదేశంలో ఎవరైనా ఎంపీ ఉద్దేశపూర్వకంగా అబద్ధం చెప్పినట్లయితే, అది రుజువైతే, అతనిని పార్లమెంటు నుంచి సస్పెండ్ చేయవచ్చు. తీవ్రత ఆధారంగా చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు.

**ఇతర దేశాలలో ఎలాగంటే..**

బ్రిటిష్ పార్లమెంటులో అబద్ధపు ఆరోపణలు చేయడం నేరంగా పరిగణిస్తారు. ఒక ఎంపీ పార్లమెంటులో అబద్ధం చెబితే, అతనిపై జరిమానా, జైలు శిక్ష లేదా సభ్యత్వం రద్దు చేయడం వంటి తీవ్రమైన శిక్షలు ఉంటాయి. బ్రిటన్‌లో పార్లమెంటరీ కార్యకలాపాలను మోసం చేయడం చాలా తీవ్రమైనదిగా పరిగణించబడుతుంది. అమెరికా పార్లమెంటులో కూడా అబద్ధం చెప్పడం తీవ్రమైన నేరంగా ఉంటుంది. పార్లమెంటులో అబద్ధం చెప్పిన ఎంపీ నేరపూరిత అభియోగాలను ఎదుర్కొంటారు.

# ఆ వ్యాఖ్యలతో మాకేంటి సంబంధం

**న్యూఢిల్లీ:** భారత్ కు చైనా శత్రువు కాదంటూ ఇండియన్ ఓవర్‌సీస్ కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై తమకేమీ సంబంధం లేదని అంటోంది ఈ వ్యవహారంపై జాతీయ కాంగ్రెస్ పార్టీ. దీనిపై కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి జై రాం రమేష్ స్పందించారు. అది శామ్ పిట్రోడో వ్యక్తిగత అభిప్రాయమని, దానితో పార్టీకి సంబంధం లేదన్నారు. శామ్ పిట్రోడో చేసిన వ్యాఖ్యలు పార్టీపై ఎటువంటి ప్రభావం చూపదని జై రాం రమేష్ క్లారిటీ ఇచ్చారు. చైనాపై శామ్ పిట్రోడా వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఖచ్చితంగా భారత జాతీయ కాంగ్రెస్ అభిప్రాయాలు కావన్నారు. చైనా అతిపెద్ద విదేశాంగ, భద్రత విధానంతో పాటు మనకు ఆర్థిక సవాలుగా మిగిలిపోయింది అని జైరాం రమేష్ పేర్కొన్నారు. దీనికి తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు జై రాం రమేష్ కాగా, పొరుగు దేశం చైనాను శత్రువులా చూడొద్దని సంచలన వ్యాఖ్యలు చేసిన శామ్ పిట్రోడో.. లేదంటే చైనా నుంచి వచ్చే ముప్పు



ఊహించని విధంగా ఉంటుందని హెచ్చరించారు. భారత్ తన వైఖరి మార్చుకొని చైనాను శత్రువులా చూడటం మానుకోవాలని సూచించారు. తొలినుంచి చైనాతో భారత్ అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరి ఇరుదేశాల మధ్య శత్రుత్వాన్ని పెంచుతోందని శామ్ పిట్రోడా తాజాగా ఓ వార్తాసంస్థకు ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. చైనా నుంచి భారత్‌కు ఏం ముప్పుందో తనకు అర్థం కావడం లేదన్నారు. చైనా పట్ల మన దేశ వైఖరి మొదటిరోజు నుంచి ఘర్షణాత్మకంగానే ఉందన్నారు. ఇప్పటికైనా భారత్ వైఖరిని మార్చుకోవాలని సూచించారు.ఇది కేవలం చైనా విషయంలోనే కాదని, ఇతర దేశాలకు కూడా వర్తిస్తుందని చెప్పారు. అమెరికా కూడా చైనాను శత్రువులా చూస్తూ భారత్‌కు కూడా అదే అలవాటు చేస్తోందని విమర్శించారు. గతంలో కూడా పలు అంశాలపై పిట్రోడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసి తాను ఇరకాటంలో పడి కాంగ్రెస్ పార్టీని కూడా ఇరకాటంలో పడేశారు. కాగా, భారత్,చైనా సంబంధాలు అంతంత మాత్రమే ఉన్న వేళ పిట్రోడా చైనాను ఎక్కువ చేసి చూపిస్తూ మాట్లాడడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీజేపీ నేతలు పిట్రోడాపై ఫైర్ అవుతున్నారు. దాంతో కాంగ్రెస్ దిగివచ్చింది. తమ పార్టీకి శామ్ పిట్రోడో వ్యాఖ్యలతో ఎటువంటి సంబంధం లేదంటూ జై రాం రమేష్ వ్యాఖ్యానించడం అందుకు ఉదాహరణ.

# భక్త జనసంద్రంగా మారిన పెద్దగట్టు

**సూర్యాపేట:** శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి దేవరపెట్టె చేరుకోవడంతో దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. 'ఓ లింగ%ా%ఓ లింగా' నామస్మరణతో పెద్దగట్టు మారుమ్రోగుతోంది. గుట్ట చుట్టూ వాహనాలు చేరి.. జాతర భక్త జనసంద్రంగా మారింది. సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవులు ప్రకటించారు.

జాతరలో కీలకమైన దేవరపెట్టె

కాగా తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం రాత్రి ప్రారంభమైంది. జాతరలో కీలకమైన దేవరపెట్టె (అందెనపు చౌడమ్మ, లింగమంతుల స్వామి ఉత్సవ మూర్తులు)కు ఆనవాయితీ ప్రకారం కేసారం గ్రామంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవరపెట్టెను ఊరేగింపుగా ఆదివారం అర్ధరాత్రికి దురాజ్‌పల్లిలోని పెద్దగట్టుకు చేర్చారు. దీంతో జాతర ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. కేసారంలోని మెంతబోయిన వంశస్తులకు చెందిన దేవరగుడిలో దేవరపెట్టెకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్నా, గొర్ల, కులస్తులతోపాటు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేషరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ట్రాఫిక్ మళ్లింపు**

ఇక, పెద్దగట్టు జాతర నేపథ్యంలో హైదరాబాద్- విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్నామని కోదాడ డీఎస్పీ ఎం.




శ్రీధర్‌రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లించి, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు పంపుతారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కూడా అదే మార్గంలో కోదాడ వద్ద జాతీయ రహదారితో కలవనున్నాయి. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ట్రాఫిక్ మళ్లింపు ఉంటుంది.

**గుడి చుట్టూ ప్రదక్షిణ**

ఆదివారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత భక్తులు గంపలను నెత్తిపై పెట్టుకొని కాళ్లకు గజ్జెలు కట్టుకొని గొర్రెలకు అలంకరణ చేసి లింగమంతుల స్వామి గుడి చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణలు చేశారు. కుటుంబ సభ్యులంతా ప్రదక్షణలో పాల్గొన్నారు. అనంతరం గుట్టపైన జంతు బలులు జరిగాయి. సోమవారం ఆరు లక్షలకు పైగా భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు.

**జాతరలో నేడు**

సోమవారం తెల్లవారుజాము నుంచి గుట్ట వద్ద భక్తులు పసుసు, కుంకుమతో బోనాన్ని అలంకరించుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి దేవుళ్లకు బోనాలు సమర్పిస్తారు. బోనాల సమర్పణ సందర్భంగా ఆలయం కిటకిటలాడనుంది. పెద్దసంఖ్యలో భక్తులు హాజరవుతారని అంచనా. ఇందుకు తగ్గట్టుగా అధికారులు, దేవాలయ సమన్వయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తిచేశారు.

# అమెరికా నుంచి మూడో విమానం

అమెరికా నుంచి అక్రమ వలసదారుల మూడో బృందం భారత్ చేరుకుంది. 112మందితో కూడిన సీ-17 సైనిక విమానం ఆదివారం రాత్రి 10గంటల ప్రాంతంలో అమృత్‌సర్ విమానాశ్రయంలో లాండ్? అయింది. అమెరికా నుంచి భారత్?కు తిరిగి వచ్చిన వారిలో 44మంది హరియాణా వాసులు కాగా గుజరాత్ 33, పంజాబ్ 31, ఇద్దరు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌కు చెందినవారు ఒక్కొక్కరు ఉన్నారు. వారిలో ఇద్దరు శిశువులు, 19మంది మహిళలు, 14మంది మైనర్లు ఉన్నారని అధికారులు తెలిపారు. అమెరికా తిప్పి పంపిన వారిని వారి స్వస్థలాలకు తరలించేందుకు ప్రభుత్వాలు ఏర్పాట్లు చేశాయి. ఈనెల 5నుంచి 10రోజుల వ్యవధిలో 3 విడతలుగా అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపింది. తొలి విడతలో 104మంది, రెండో విడతలో 116 మంది భారత్‌కు చేరుకున్నారు. అక్రమ వలసదారుల విషయంలో మానవీయంగా వ్యవహరించాలని అమెరికా అధికారులకు చెప్పామని ఇటీవల విదేశీ వ్యవహారాల శాఖ చేసిన ప్రకటన ఆచరణలో అమలు కాలేదు. వీరిని కూడా అమెరికా అధికారులు సంకెళ్లు వేసే భారత్‌కు తీసుకొచ్చారు. తొలి విడతలో ఈ నెల 5న వచ్చిన భారతీయులకూ ఇదే తరహా అనుభవం ఎదురైంది. 'కాళ్లకు గొలుసులు వేశారు. సంకెళ్లతో చేతులను బంధించారు. ముగ్గురు మహిళలకు, ఇద్దరు చిన్నారులకు మాత్రం సంకెళు వేయలేదు' అని పంజాబ్?కు చెందిన దల్జీత్ సింగ్ తెలిపారు. అమృత్‌సర్‌లో దిగే ముందు బంధనాల నుంచి తమకు విముక్తి కల్పించారని చెప్పారు. మరోవైపు అక్రమ వలసదారుల విమానాలను దిల్లీలో కాకుండా పంజాబ్‌లోని అమృత్‌సర్‌లోనే ల్యాండ్ చెయ్యడంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. పంజాబ్‌ను, అక్కడి ప్రజలను అప్రతిష్టపాలు చేసే కుట్రలో భాగంగా కేంద్రం చేస్తున్న ప్రయత్నంగా ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. అక్రమవలసదారుల అంశాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయం చేస్తోందని బీజేపీ నేత తరుణ్ చుగ్ అన్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంజాబ్ నుంచి అమాయకపు యువత అమెరికాకు అక్రమంగా ఎందుకు, ఎలా వెళ్లాల్సి వచ్చిందో, ప్రజలు తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు.

## కాంగ్రెస్ నుంచే బీసీ ముఖ్యమంత్రి అవుతాడు

-మొదటిపేజీ తరువాయి

ఉన్న కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణలో ఒక్క బీసీ వ్యక్తిని కూడా ఎందుకు ముఖ్యమంత్రిని చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించిన సంగతి తెలిసిందే. శనివారం నల్లగొండ బీజేపీ కార్యాలయంలో మాట్లాడిన కిషన్‌రెడ్డి.. తెలంగాణలో ఇప్పటివరకూ బీసీ వ్యక్తిని ఎందుకు ముఖ్యమంత్రిగా చూడలేకపోయామనే కోణాన్ని లేవనెత్తుతూ.. అందుకు కాంగ్రెస్ పార్టీనే కారణమని విమర్శించారు. దీనికి బదులుగా టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నుంచి బీసీ వ్యక్తిని సీఎంగా చూస్తామన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో కీలకమైన ఆదేశాలు జారీ చేశారు సీఎం. వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందుకు అవసరసమైన ఏర్పాట్లను వెంటనే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో త్వరితగతిన ఈ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. అందులో ప్రధానంగా ఉమ్మడి ఏడు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నికల కోడ్ లేదు. ఈ మూడు జిల్లాల్లో వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. దీంతో అందుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు నిమఘ్నమై ఉన్నారు. గత జనవరి 26నే ప్రతిష్టాత్మకమై నాలుగు పథకాలను ప్రారంభించింది సర్కార్. అందులో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిర ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు శ్రీకారం చుట్టింది. అందుకోసం గ్రామాల వారీగా ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకున్నారు. జాబితాలను సిద్ధం చేయగా.. ఈలోపే జనవరి 29 ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ వచ్చింది. దీంతో రాష్ట్రంలోని ఏడు ఉమ్మడి జిల్లాలకు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ క్రమంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు బ్రేక్ పడినట్లైంది. అయితే కోడ్ లేని మూడు జిల్లాలో రేషన్ కార్డులను జారీ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేసింది.%తీవఝుత్ష్ర-తీఫ్ఆశీఅఝితీఎం.యజూస్త్ర %దీంతో రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే గ్రామాల వారీగా జాబితాలు సిద్ధం అయ్యాయి. ఇది నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం పెద్దలు చెబుతున్నారు. ఎన్నికల కోడ్‌తో రేషన్ కార్డుల జారీ నిలిచిపోవడంతో ప్రజలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేసుకుంటున్న పరిస్థితి. దీనిపై కూడా ఈరోజు సమీక్షలో మాట్లాడిన సీఎం.. ప్రజలు మళ్లీ దరఖాస్తులు చేసుకోకుండా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మొత్తానికి కోడ్ అమలులోనే మూడు జిల్లాలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలుకానుంది.

## గృహజ్యోతి లబ్ధిదారులకు 'సర్దుబాటు' షాక్

-మొదటిపేజీ తరువాయి

సంప్రదిస్తే తామేమీ చేయలేమని చేతులెత్తేశారు. గ్రేటర్‌లో ప్రతి నెలా బిల్లులు జారీ చేస్తుంటారు. ఈ క్రమంలో కొందరికి 29 రోజులకు, కొందరికి 32 రోజులు ఇలా వెనకా ముందు బిల్లింగ్ జారీ చేస్తున్నారు. ఆలస్యంగా తీయడం ద్వారా స్లాబ్ మారి అధిక బిల్లులు వస్తున్నాయి. దీంతో కొన్నేళ్ల క్రితం కాల్చిన యూనిట్ల ఆధారంగా కాకుండా నెల సగటు యూనిట్ల ఆధారంగా శ్లాబును నిర్ణయించే పద్ధతిని ప్రవేశపెట్టారు.

తామేందుకు మోయాలని ప్రశ్నలు : మీటరు రీడర్లు ఒక్కోసారి ఒకటి, రెండ్రోజుల ముందే బిల్లులు ఇస్తుంటారు. ఉదాహరణకు జనవరిలో 28వ తేదీన అంటే మూడ్రోజులు ఉండగానే నెల బిల్లింగ్ ఇచ్చారు. 28 రోజులకు వచ్చిన బిల్లును మిగతా మూడు రోజులకు సగటు లెక్కన బిల్లు జారీ చేశారు. గృహజ్యోతి నిబంధనల ప్రకారం నిర్ణీత 200 యూనిట్లు దాటుతుండటంతో బిల్లు మోత మోగుతోంది. ఇక్కడ లబ్ధిదారుల నుంచి పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. సరిగ్గా నెలకు బిల్లు ఇవ్వకపోవడం విద్యుత్తు సంస్థ సేవా లోపమైతే, ఆ భారం తామేందుకు మోయాలని ప్రశ్నిస్తున్నారు. నెల ముగిసిన తరువాతే ఇస్తే లెక్కలు సరిగా ఉంటాయని చెబుతున్నారు.

అర్జీలు పెట్టుకోవచ్చు : ఇదే విషయమై ఈ నెల 28 వరకు వినియోగదారుల నుంచి ఈఆర్సీ అభ్యంతరాలను ఆహ్వానిస్తోంది. వీటిపై బహిరంగ విచారణ ఉంటుంది. వినియోగదారులు వెబ్‌సైట్‌లో లేదా నేరుగా టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో అర్జీ పెట్టుకోవచ్చు. సమస్యను పరిష్కరిస్తారు.

ఈ పథకంలో లేనివారు సైతం ముందస్తు బిల్లింగ్‌తో నష్టపోతున్నా, వారిపై భారం తక్కువగా ఉంటోంది. తేడా రూ.వందల్లో మాత్రమే వస్తుంది. అదే గృహజ్యోతి లబ్ధిదారులైతే సున్నా బిల్లు రావాల్సిన చోట రూ.వేలు కట్టాల్సి వస్తోంది. రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) ఆమోదించిన విధానం ఆధారంగా సాఫ్ట్‌వేర్ రూపొందించి బిల్లింగ్ జారీ చేస్తున్నామని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈఆర్సీకి ఫిర్యాదు చేయవచ్చని అధికారులు చెబుతున్నారు.

## దిల్లీ సీఎం అభ్యర్థిపై వీడని ఉత్కంఠ

-మొదటిపేజీ తరువాయి

పలువురి పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ న్యూదిల్లీ స్థానంలో మాజీ సీఎం కేజ్రీవాల్‌పై విజయం సాధించిన పర్వేశ్‌వర్మ ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. అశీశ్ సూద్, రేఖా గుప్తాల పేర్లు కూడా ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఉండనున్నట్లు సమాచారం. మొత్తంగా ఫిబ్రవరి 20న నూతన ప్రభుత్వం కొలువుదీరే అవకాశం ఉందని తెలుస్తోంది. రెండున్నర దశాబ్దాల తర్వాత దిల్లీలో అధికారం చేపడుతున్న నేపథ్యంలో రామ్‌లీలా మైదానంలో ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు కాషాయ దళం సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేతలు, పారిశ్రామికవేత్తలు, సినీ తారలు, క్రికెటర్లు, సాధువులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిసింది.

## మెట్రో సెకండ్ ఫేజ్ లో నయా టెక్నాలజీ

హైదరాబాద్

హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్‌లో సరికొత్త టెక్నాలజీ ఆవిష్కరణలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. మేడ్చల్, శామీర్‌పేట్ కారిడార్లు కొత్త రూపురేఖలు సంతరించుకోబోతున్నాయి. బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భూగర్భ కారిడార్ నిర్మాణానికి హైదరాబాద్ మెట్రో ప్లాన్ చేస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలతో హైదరాబాద్ మెట్రో సారథ్యంలో సాంకేతిక నిపుణులు, అధికారులు కొత్త మెట్రో మార్గాలను రూపొందించేందుకు కసరత్తు ప్రారంభించారు. 23 కిలోమీటర్ల ప్యారడైజ్-మేడ్చల్ కారిడార్, 22కిలో మీటర్ల జేబీఎస్- శామీర్‌పేట్ ప్రతిపాదిత కారిడార్ అలైన్‌మెంట్లకు సంబంధించిన కసరత్తు పూర్తి చేశారు. జేబీఎస్ నుండి మేడ్చల్, జేబీఎస్ నుండి శామీర్ పేట్ మెట్రో కారిడార్ లకు డీపీఆర్ ల తయారీకై అవసరమైన వివిధ రకాల సర్వే పనులు జోరుగా సాగుతున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.డీపీఆర్ ల తయారీకి ముఖ్యంగా మూడు రకాలైన అధ్యయనాలు అవసరమని మెట్రో అధికారులు గుర్తించారు. ట్రాఫిక్ సర్వే, భూసామర్థ్య పరీక్షలు (జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్), పర్యావరణ ప్రభావ అధ్యయనం (ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్). ట్రాఫిక్ సర్వేకి సంబంధించిన అధ్యయనంలో ఈ కారిడార్ లలో ప్రస్తుతం జరుగుతున్న రోజు వారీ ప్రయాణాల సంఖ్య, భవిష్యత్‌లో జరగబోయే రోజు వారీ ప్రయాణాల అంచనాలు, జంక్షన్ల వద్ద ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు తీసుకునే మలుపులు, పాదచార ప్రయాణికుల సంఖ్య, వాహన ప్రయాణాలకు పట్టే సమయం, వాహన ప్రయాణాల్లో ఎంత శాతం మెట్రో రైలుకు మారే అవకాశం, వివిధ మెట్రో స్టేషన్లు ఏర్పాటయ్యే ప్రదేశాల ప్రయాణ సాంద్రత వంటి అనేక అంశాలు మెట్రో అధికారులు పరిశీలిస్తున్నారు.ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ అధ్యయనంలో ప్రస్తుతం ఈ మార్గాలలో ఉన్న గాలి పరిశుభ్రత, గాలిలో ఉన్న ధూళికణాల శాతం, కాలుష్య కారకాల నిర్ధారణ, శబ్ద కాలుష్యం, నీటి వనరులు, వృక్ష, జంతుజీవాల జీవ వైవిధ్యం, జీవనాధారభ్రుతులపై ప్రాజెక్టు చూపే ప్రభావం వంటి అంశాలు పరిశీలన చేయవలసి ఉంటుందని హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.ఇక భూసామర్థ్య పరీక్షల్లో ఈ మార్గాలలో ఉండే వివిధ రకాల మట్టి మరియు రాతి పొరల నమూనాలు, వివిధ నిర్మాణాలకు కావాల్సిన భూ సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 17 ( ప్రజాజ్యోతి ):** సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రూట్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులతో కలిసి అన్ని పోలింగ్ కేంద్రాలకు చేరుకునే దారి, దూరం, పోలింగ్ కేంద్రానికి చేరుకునేందుకు పట్టు సమయం తదితర అంశాలను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగ ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు



తలెత్తకుండా వీల్ చైర్, ర్యాంపు వంటి ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు జిల్లాకు చేరుకున్న పోలింగ్ సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బంది సామాగ్రి తరలింపునకు సంబంధించిన వాహనాలను సమకూర్చుకోవాలన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల కామన్ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలను తీసుకోవాలన్నారు.



ఎన్నికల సిబ్బందికి మరోసారి శిక్షణ నిర్వహించి, నమూనా ఎన్నికను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, నిర్మల్, బైంసాల ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి లు, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి తనిఖీ..



**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 17 ( ప్రజాజ్యోతి ) :** సోమవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలోని ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాగ్రి భద్రతపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రిని అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుతున్న సామాగ్రి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. కార్యాలయంలో నిర్వహిస్తున్న పలు ఎన్నికల సామాగ్రి రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఇసుక వేలం.



**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 17 ( ప్రజాజ్యోతి ) :** ఇటీవలి నిర్మల్ గ్రామీణ మండలం పరిధిలో వివిధ గ్రామాల్లో అక్రమంగా పట్టుబడ్డ 35 ట్రాక్టర్ల ఇసుక వేలంపాటను సోమవారం మంజులాపూర్ సమీపంలో అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో ఇద్దరు వ్యక్తులు పాల్గొన్నారు. కాగా 64700 రూపాయలకు ఇసుకను వేలం పాటలో షేక్ ముబీన్ అనే వ్యక్తి దక్కించుకున్నారు. ఈ వేలంపాటలో నిర్మల్ గ్రామీణ మండలం తహసీల్దార్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ విజయ్ కుమార్, నిర్మల్ గ్రామీణ ఎస్సై లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉన్నతికి అహర్నిశలు కృషి చేసే వాళ్లకే కంపెనీలో చోటు

**ప్రతీ విభాగం అధిపతి రానున్న పదేళ్ల కోసం భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలి**

**లక్ష్యాల సాధన లో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి**

**క్షేత్ర స్థాయి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ఏరియా జీఎంలు, ప్రాజెక్టు ఆఫీసర్లు, ఏజెంట్లతో ముఖాముఖి సమీక్షలో**

**సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ**

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జీఎంలు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో సోమవారం ఒక్కొక్క ఏరియా జీఎంతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని ఆదేశించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అలాగే 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు




ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలన్నారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పోరేట్ జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు.సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పోరేట్ జీఎంలు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్



నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడం ద్వారా ఉత్పత్తికి దోహదపడవచ్చన్నారు.ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పనిచేస్తూ సంస్థను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా పనిచేస్తూ బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు. మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా లేదా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు.సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు ( పీ అండ్ పీ),అడ్వైజర్(ఫారెస్ట్రీ) మోహన్ పర్గేన్, జీఎం(కో ఆర్డినేషన్)ఎస్ డీ ఎం. సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అన్ని ఏరియాల జీఎంలు, ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం మెనూ ప్రకారం పిల్లలకు అందించాలి




**అంగన్వాడీ సెంటర్లో అందించిని పౌష్టికారం**

**పసి పిల్లలకు అందని నాణ్యత విద్య**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** పేద మధ్యతరగతి పసిపిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు మెనూ ప్రకారం ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని అందేలా ఉన్నత అధికారులు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది కొమురం భీం జిల్లా కేంద్రంలోని వివిధ మండలాల్లో గ్రామాల్లో గల అంగన్వాడీ సెంటర్లో ఆయా మెను ప్రకారం పౌష్టికారం అందడం లేదన్న ఆరోపణలు లేకపోలేదు సంబంధిత ఉన్నత అధికారులు నామ మాత్రపు పర్యవేక్షణ చేస్తూ అందిన కాడికి దోచేసుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తిన వైనం ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్లను తక్షణమే పర్యవేక్షించి పేద ప్రజలకు పౌష్టిక హారం అందేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## కులగణన సర్వేను సద్వినియోగం చేసుకోవాలి



**మున్సిపల్ కమిషనర్ జి రాజు**

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**కులగణన సర్వేను సద్వినియోగం చేసుకోవాలని ము న్సిపల్ కమిషనర్ జి రాజు అన్నా రు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వేకోసం 6 నవంబర్ 2024 నుండి 31 నవంబర్ 2024 వరకు నిర్వహించిందని, కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని తెలిపారు. కులగణనలో నమోదు చేసుకోని వారు ఈనెల 16 నుండి 28 వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ప్రజా పాలన కేంద్రంలో గవర్నమెంట్ ఇచ్చే ఫామ్ నందు కుటుంబ సభ్యుల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ విషయాలను నింపి నమోదు చేసుకోవచ్చని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జైనూర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని పోచం లోద్ధి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు సోమవారం బి ఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని జై కేసీఆర్ అని నినాదాలు చేశారు.అనంతరం పోచం లోద్ధి ప్రభుత్వ ఆసుపత్రిలో 40 మంది రోగులకు గర్భిణీ స్త్రీలకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆత్రం.శంకర్ కొలాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని,కేసీఆర్ గారు అలుపెరగని సేవకుడు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత,రైతుబంధువుడు అందరివాడు,పెదాల పెన్నిధి కేసీఅర్ గారు అని అన్నారు.ఈ కార్యక్రమము జైనూర్ సర్పంచుల



సంఘం మాజీ అధ్యక్షులు మడావి.భీంరావు గారు,ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్ర.భగవంత్ రావు,మాజీ సర్పంచులు ఆత్రం.సార్జబాయి శంకర్, మెస్రం.రాహుల్,మాజీ డైరెక్టర్ గేడాం.లక్ష్మణ్ గారు, నాయకులు ముండే.సతీష్ కుమార్,శంకర్ కొలాం,మారు సురేష్,భీంరావు,కేసీఆర్ గారి అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్( యు) లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సిర్పూర్ (యు) ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జైనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంతురావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోడసం ధర్మారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత , అలుపెరగని సేవకుడు , తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత రైతుబంధువుడు అందరివాడు అని కేసీఅర్ గారిని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల



చంద్రశేఖర రావు గారి పాలనలో అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోడషం ధర్మారావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంతు రావు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మడవి బోజ్జిరావ్ ,కోవ నాందేవ్, తోడసం తిరుమన్ రావు, మేస్రం నరేష్, పెందూర్ అర్జున్, తోడసం గుణవంత్ కుమ్ర యశ్వంతరావు సలీం రమేష్ గేడం యశ్వంతరావు ఆత్రం గణపతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడిలో కెసిఆర్ జన్మదిన ఘనంగా వేడుకలు



**వాంకిడి, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి ) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసి అజేయ్ కుమార్ ఆధ్వర్యంలోతెలంగాణ ప్రదాత,ఉద్యమ నాయకుడు,తొలి తెలంగాణ ముఖ్యమంత్రి, రైతు భాంధవుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71 వ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ అయూబ్ ,పార్టీ యువజన అధ్యక్షులు ఎంగలి. రాకేష్ కుమార్ ,మాజీ ఎంపిటిసి సభ్యులు, వినోద్ ప్రవీణ్ , కో ఆప్షన్ సభ్యులు అహ్మద్,రియాజ్, అజ్మ్,గులాబ్ ,యువనాయకులు సంతోష్, యోగదీప్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో




**జైనూర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం జైనూర్ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి పరిశీలించారు. కొలతల ప్రకారంగా పనులు నిర్వహించాలని కూలీలకు నష్టం జరగకుండా హాజరులు సక్రమంగా వేయాలని ఆయన కోరారు. ఉపాధి హామీ పనులు ప్రజలకు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని పనుల్లో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో నగేష్, టెక్నికల్ అసిస్టెంట్ గులాబ్ సింగ్, పంచాయతీ కార్యదర్శులు ఆనందరావు ,భరత్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉత్తం, ఆత్రం రవీందర్, కూలీలు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71 వ జన్మదినం సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్ లు మాట్లాడుతూ కేసీఆర్ నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగం అని అన్నారు.రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ రాష్ట్రం సాధించారని తెలిపారు. తెలంగాణ కోసం పదవులను సైతం త్యాగం చేసిన మహనీయుడని అని కొనియాడారు.ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, రెవెల్లి ఓదెలు, అనిల్ రావు, జిలకర మహేష్,గడ్డం రాజు, జక్కబోయిన కుమార్, ఆశాల రాజన్న, రాజు, లక్ష్మారెడ్డి, జంజుపల్లి శశి, చంద్రమౌళి, సాది, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్,చంద్ర కిరణ్, గోనె రాజేందర్, పిల్లి సతీష్, సాంబార్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలి



– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో యాదయ్య తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

ప్రత్యేక అధికారులు వసతి గృహాలను పర్యవేక్షించాలి.. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అక్కడ విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అవసరాలు ఏమేమి ఉన్నాయనే విషయాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో ఉపాధి హామీ సిబ్బందికి పని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





**గద్వాల ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (28) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయల విరాళం



**గద్వాల ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా లక్ష రూపాయలు అందజేసిన గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డి ని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అభినందించారు.సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు వడ్డేపల్లి మండలం కోయిల దిన్నె గ్రామానికి చెందిన గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డి రైతు,విశ్రాంత ఉపాధ్యాయులుగా,సమాజ సేవకు అంకితమై,అపారమైన నిబద్ధతను ప్రదర్శించారు. రైతు భరోసా పథకం ద్వారా తన బ్యాంకు ఖాతాలో జమ అయిన రూ.95,400కి అదనంగా స్వంతంగా జోడించిన మొత్తం,మొత్తం రూ.1,00,000ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా అందజేసి తన సేవా భావాన్ని చాటుకున్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని ఇతరులకు చేరువ చేయడం గొప్ప ఉదాహరణ. లక్ష్మీకాంతారెడ్డి సేవా స్ఫూర్తి అందరికీ ప్రేరణగా నిలవాలని అన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**(ప్రజా జ్యోతి) వంగూర్ ఫిబ్రవరి 17 :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులుతెలంగాణ జాతిపిత అభివృద్ధి ప్రధాత కెసిఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వంగూర్ మండల కేంద్రంలోని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఒకరికొకరు సీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా కెసిఆర్ గారి డీజే పాటలకు డ్యాన్సులు చేసి సంబరాలు జరుపుకోవటం జరిగింది

అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కెసిఆర్ గారి పాత్ర చిరస్మరణీయమని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు. అభివృద్ధి అంటేనే కెసిఆర్ గారని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన పాలన మన కేసీఆర్ గారు అందించారని కొనియాడారు.



కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన పార్టీ అండగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో వంగూరు మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గణేష్ రావు మంద రాజేందర్ రెడ్డి వంగూరు మండల మాజీ వైస్ ఎంపీపీ సంధ్య నరసింహారెడ్డి మండల సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి మాజీ ఎంపిటిసి జీవన్ నాయక్ వంగూరు గ్రామ సర్పంచ్ అక్కి లావణ్య ఎల్ల గౌడ్ , అన్నారం మాజీ సర్పంచ్ గౌరమ్మ లక్ష్మణ్ బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తవిటి నాగేష్ వంగూర్ గ్రామ అధ్యక్షులు జంగయ్య మండల సీనియర్ నాయకులు సత్యం ,అర్కపల్లి పరమేష్, భాష ముని కృష్ణ, నరసింహ, రామస్వామి,సాయి, చింతకుంట్ల నిరంజన్ ,బండపల్లి జంగయ్య, అక్కి మురళి, నరేష్ , లచ్చు నాయక్ ,దేవేందర్, షకీరా, అరవింద్, మహేష్, సుమన్, శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నేటి ప్రజావాణికి 57 అర్జీలు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం, లతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ బాదావత్ సంతోష్, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు



తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు



సూచించారు. నేటి ప్రజావాణికి మొత్తం 57 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు

**చిన్నంబావి మండలం వనపర్తి జిల్లా ( ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రధాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 వ జన్మదిన వేడుకలను తాజా మాజీ జెడ్పిటిసి వెంకటరమణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు కేకును కట్ చేసి మాజీ ముఖ్యమంత్రినీ కొనియాడారు .మాజీ ముఖ్యమంత్రిగా ఉండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని దేశంలోని తెలంగాణ రాష్ట్రాన్ని గుర్తింపు తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అన్నారు. నేటికి ప్రజలు బి ఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారని రాబోయే రోజుల్లో బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని అన్నారు మాజీ ముఖ్యమంత్రినీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు .ఈ కార్యక్రమంలో



ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు తగరం లక్ష్మి సింగల్ విండో డైరెక్టర్ డేగ శేఖర్ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి ఈశ్వర్ రెడ్డి బాలపీరు కురుమయ్య అనేక గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు

## నిత్య అన్నదానానికి విరాళం అందజేత



ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి

ఉమామహేశ్వర చైర్మన్ బీరం మాధవరెడ్డి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిలుతున్న శ్రీ ఉమామహేశ్వర క్షేత్రం నిత్యం అన్నదానానికై నాగర్ కర్నూల్ వాస్తవ్యులు మాజీ కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు సోమవారం నిత్య అన్నదానానికై ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డికి 25వేల రూపాయలు దంపతులు అందజేశారు. అనంతరం కొత్త శ్రీనివాసులు దంపతులకు ఆలయ చైర్మన్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి మాట్లాడుతూ ఉమామహేశ్వర క్షేత్రంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానానికి దాతలు విరాళాలు అందజేయడం అభినందనీయమని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధికి దాతలు సహాయ సహకారాలు అందించి శ్రీ ఉమామహేశ్వరుని కృప దాతలపై ఎల్లవేళలా ఉంటు ఒదని అంతకుముందు ఆలయ వద్ద కొత్త శ్రీనివాసులు దంపతులు సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ చైర్మన్ తో పాటు దాతలు ఆలయ డైరెక్టర్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కొత్త రేషన్ కార్డులకుదరఖాస్తులు 2874

**అలంపూర్, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు మండల పరిధిలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల కోసం మొత్తం 2042 దరఖాస్తులు వచ్చినట్లు తాహసిల్దార్ మంజుల తెలిపారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీల నుండి ప్రజా పాలన, గ్రామసభల ద్వారా వచ్చిన మొత్తం దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి అధికారులకు పంపినట్లు తెలిపారు. ప్రభుత్వం దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి, అర్హులైన వారిని గుర్తించి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఇచ్చిన దరఖాస్తులలో మార్పులు చేర్పులకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయన్నారు. అలాగే అల్లంపూర్ పట్టణంలోని 10 వార్డులకు సంబంధించి మొత్తం 832 దరఖాస్తులు వచ్చినట్లు తాహసిల్దార్ మంజుల తెలిపారు.కొత్తగా పెళ్లి అయిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి

**అలంపూర్, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** రెండు పడక గదుల ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలి సిపిఎం జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేసి రెండు పడక గదుల ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లాటరీ పద్ధతిలో ఎంపికైన ప్రతి లబ్ధిదారునికి రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేయవలసిందేనని అన్నారు. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందారని,లబ్ధిదారులకు పెళ్లిలు అయ్యాయని తదితర అనేక కారణాలతో 99 మంది లబ్ధిదారులను జాబితా నుండి తొలగించడం సరైంది కాదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగము ఆయా వార్డులో ప్రజల సమక్షంలో లాటరీ పద్ధతిలో ఎంపిక పారదర్శకంగా జరిగిందని అన్నారు.సమగ్ర విచారణ తర్వాతనే అర్హులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారని అటువంటి వారిని ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఎవరు ఒత్తిడి చేస్తే లబ్ధిదారులను ఎంపిక చేశారు, ఎవరు ఒత్తిడి చేస్తే లబ్ధిదారులను తొలగించారో ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు పడక గదుల నిర్మాణం పూర్తయినప్పటికి పంపిణీలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. రాజకీయ పార్టీలు, సామాజిక ప్రజా



సంఘాలు కలిసి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికే లబ్ధిదారులు శిథిల ఇండ్లలో,అద్దెనివాసాలలో జీవనం చేస్తూ వేల రూపాయలు అద్దెలు చెల్లించి నివసిస్తున్నారని తెలిపారు. కొంతమంది లబ్ధిదారులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయాలని దశలవారీగా ఆందోళనలకు సిద్ధం అవుతున్నామని అన్నారు. అందులో భాగంగా మార్చి మొదటి వారంలో 2 రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తామన్నారు. దీక్షల సందర్భంగా భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. పోరాటాల ద్వారా మాత్రమే లబ్ధిదారులకు ఇండ్ల పంపిణీ జరుగుతుందని, సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో హాజరై దీక్షలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, రెండు పడక గదుల లబ్ధిదారులు రాజేష్, నరేందర్, గంజీపేట ఆంజనేయులు, ఇమ్రాన్, జయన్న, పార్వతి, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను సన్మానించుకోవడం నేటి విద్యార్థుల అదృష్టం

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** నేటి తరానికి చెందిన విద్యార్థులు కానీ అటు యువకులు తల్లిదండ్రుల బాధ్యతను మర్చిపోయి చెడు వ్యసనాలకు బానిసలు అవుతూ కుటుంబ విలువలను మర్చిపోతున్న తరుణంలో ఒక చక్కటి ఆలోచనతో నేటి విద్యార్థిని విద్యార్థులకు కుటుంబ విలువలపై వారికి పూర్తి అవగాహన కల్పించే దిశగా తల్లిదండ్రులను గౌరవించే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అభినందించారు. సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యందు స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్యామిలీ బ్లోమ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. కుటుంబ విలువలు మరియు తల్లిదండ్రుల విలువలను ఈ తరం విద్యార్థులకు తెలియజేయడమే విధిగా వారి తల్లిదండ్రులను సన్మానించుకుని వారి రుణమును కొంతైనా



తీర్చుకోవడానికి దొరికిన ఒక సదా అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. పిల్లలకు తల్లిదండ్రుల యొక్క గొప్పతనంను మరియు వారి యొక్క విలువలను అర్థం అయ్యేలా వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని అందించారు. అలాగే ఈ రోజుల్లో తల్లిదండ్రుల యొక్క గొప్పతనం గురించి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను శ్రీ చైతన్య యాజమాన్యాన్ని ఏజిఎం భాస్కర్ రెడ్డి,పాఠశాల ప్రధాన



ఉపాధ్యాయులు రామ కృష్ణ ఎంతో అభినందించారు. అలాగే శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉమ్మడి మహబూబ్నగర్ ఏజిఎం శ్రీ భాస్కర్ రెడ్డి వచ్చేసి తల్లిదండ్రుల ఔన్నత్యాన్ని కొనియాడారు. అలాగే విద్యార్థులకు తమ అమూల్యమైన సందేశాన్ని అందించారు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఇటువంటి మహోన్నతమైన కార్యక్రమము నిర్వహించినందుకు గాను శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యాన్ని అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**– జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**– మార్చి 5 నుండి 25 పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలు**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మార్చి 5వ తేదీ నుండి జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలెక్టర్ కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్, వొకేషనల్ ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం జనరల్ 4967, ఒకేషనల్ 848 మొత్తం 5815 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5739, ఒకేషనల్ 767 మంది మొత్తం 6506 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని






సూచించారు. సెంటర్లలో మాస్ కాపీయింగ్, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి మరియు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్‌చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతారాయ విద్యుత్తు సరఫరా, బిఎస్ ఎన్ ఎల్ ఇంటర్నెట్, వైద్య ఫస్ట్ ఎయిడ్ శిబిరం, ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు,విద్యుత్తు, ఆర్టీసీ, పోలీసు, పోస్టల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బి.ఆర్.ఎస్ లోకి భారీగా చేరికలు.





**రాయపర్తి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి.:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండలం బాలునాయక్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అయిన భూక్య జగన్, కేశ, ఆదిత్య, అమ్మి, బుజ్జి, కైక, నీలా, కవిత, వినోద, సునీత తదితరులు బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినఎస్ .ఆర్ ఆర్.ఫౌండేషను చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డిఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎం.పీ.పీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,లేతకుల మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు జగన్, నలామాష సారయ్య, గూబ ఎల్లయ్య స్థానిక నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్డు పనుల పేరుతో పంట పొలాలను గండి కొడుతున్న కాంట్రాక్టర్

**తవ్వకాలతో రైతుల పైపులైన్ డ్యామేజ్**

**రోడ్డు పనులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన రైతులు**

**వర్ధన్నపేట ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):** ఇష్టఅనుసారంగ ఆర్ అండ్ బి రోడ్డు పనులు, రోడ్డుకు ఇరువైపులా జెసిబి తో పొలాలను గండి కొడుతున్న కాంట్రాక్టర్, తవ్వకాలతో రైతుల పైప్ లైన్ డ్యామేజ్, రైతులు అడిగితే మాకు పర్మిషన్ ఉంది , మేము ఇలాగే తీస్తాము కాంట్రాక్టర్ మాట తీరు, జిల్లా కలెక్టర్కు రైతుల ఫిర్యాదు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం నుండి చంద్రు తండ, రామ్ దాన్ తండా, పర్వతగిరి గ్రామాలకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పనులు జరుగుతున్న క్రమంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పంట పొలం లో కాంట్రాక్టర్ మట్టి తీయడంతో పంట పొలాలు చెల్లాచెదురై భారీ నష్టం వాటిల్లుతుందని . సర్వేనెంబర్ 482 /%ఎ%/4-484/2-484/1-గల భూమి రైతులు పెంచాల శ్రీనివాస్, నరసయ్య, రాజు చుట్టుపక్కల రైతులు ఆరోపించారు. రోడ్డుకు మట్టి బయట నుండి తీసుకువచ్చి పోయవలసిన కాంట్రాక్టర్ పంట పొలాల నుండి తీయడం వలన







రైతులు బావుల నుండి పైప్లైన్ వేసిన పైపులు పగిలిపోయి భారీ నష్టం జరిగిందని అన్నారు. కాంట్రాక్టర్కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినడం లేదని రైతులు అన్నారు. రోడ్డు సెంటర్ నుండి 33 ఫీట్లు తీయవలసిన నిబంధన ఉంది. కానీ వన్ సైడ్ 38 ఫీట్లు తీస్తున్నారని బాధిత రైతులు జిల్లా కలెక్టర్కు ఆర్ అండ్ బి రోడ్డు పనులపై ఫిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే రోడ్డు పనులపై పర్యవేక్షణ చేసి మాకు న్యాయం చేయాలని రైతులు కోరారు...

ఆర్ అండ్ బి. డి ఈ వివరణ..,.రోడ్డు పనులు జరుగుతున్నాయి వాస్తవమే, రోడ్డు సెంటర్ నుండి ఎటు 33 ఫీట్లు తీయడానికి రోడ్డు పర్మిషన్ ఉంది. 33 ఫీట్ల కంటే ఎక్కువగా తీస్తే రైతులు కంప్లైంట్ చేయవచ్చు నేను వెల్లి రోడ్డు పనులను పర్యవేక్షిస్తాను . మట్టి రైతుల పొలం నుండి కాంట్రాక్టర్ తీయవద్దని చెప్తాను. మట్టి బయట నుండి తీసుకువచ్చి పోయాలి. రోడ్డుపై మిషన్ భగీరథ గేట్ వాల్ ప్రమాదంగా ఉందని అడగగా, మిషన్ భగీరథ డిపార్ట్మెంట్కు లెటర్ ఇచ్చాము వారు ఎప్పుడు తీస్తారు చూడాలి అన్నారు. మళ్లీ కూడా వారికి చెప్తాము ప్రమాద హెచ్చరిక రెడ్ స్టిక్కర్ కూడా అక్కడ పెట్టిస్తాము అని డి ఈ వివరణ ఇచ్చారు......

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**మంగపేట, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ):** మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసి,అనంతరం మొక్కలు నాటిన కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ , మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,, సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్, చిలకమర్రి లక్ష్మయ్య, చిట్టీమల్ల సమ్మయ్య, కర్రీ శ్యాంబాబు, శంకర్,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, పూజారి శ్రీనివాస్ , జిల్లా మహిళ నాయకురాలు, కొమరం ధనలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షులు, రావుల రమణ, ఎగ్గడి అర్జున్, బాలకృష్ణ, రాంబాబు, సాంబులు, ఉడుగుల శ్రీనివాస్, పుల్లారావు, పాండ శ్రీను, పిఏసిఎస్ డైరెక్టర్లు అచ్చ సత్యనారాయణ, పార్టీ నాయకులు, చక్రధర్, కోరం నర్సింహాలు, నిమ్మగడ్డ ప్రవీణ్ , పూసల నర్సింహరావు, దిగొండ బాబు, నరేందర్,కర్రీ శ్రీను, హుసేన్,మూగల రమేష్, సాంబయ్య, చందర్ రావు,పిల్లలమర్రి వేణు, ముప్పారాపు సందీప్ ,సోషల్ మీడియా వారియర్స్, గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్, కర్రీ రాంమోహన్, మూగల రాము, మునిగాల నరేష్, గణేష్, గంధం కిషోర్ ,వివిధ హొదలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓల్డ్ ఏజ్ హెూమ్ ని సందర్శించిన ఏకశిల విద్యార్థులు..

**దామెర, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** దామెర మండలం లోని ఏకశిల ప్రైమ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు సహృదయ ఓల్డ్ ఏజ్ హెూమ్ ని సందర్శించారు. సోమవారం నిత్యవసర సరుకులు , దుప్పట్లు మరియు దుస్తులు , చీరలు అందించి వారి యొక్క బాగోగులు తెలుసుకొని, వారికి మానసిక ధైర్యాన్ని అందించారు. సేవా భావం చాటుకున్న విద్యార్థులను ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏకశీల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంత ఎత్తు ఎదిగిన ఎంత ఉన్నత చదువులు చదివిన నైతిక విలువలు పాటించడం జీవితంలో చాలా అవసరమని , నేటి తరం పిల్లలకి చదువుతో పాటు, సేవా భావంతో కూడినటువంటి ప్రవర్తనని పాఠశాల దశలోనే నేర్పించాలని అందులో భాగంగానే ఈరోజు సహృదయ వృద్ధాశ్రమాన్ని సందర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తెలుగు ఉపాధ్యాయిని ఉపాధ్యాయు లైనటువంటి నవీన్, స్వరూప, రాణి, మమత, వినయ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇంచార్జ్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బి.అర్.ఎస్ నాయకులు





**రాయపర్తి, ఫిబ్రవరి 17. ప్రజా జ్యోతి.:** రాయపర్తి గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారంభారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బి.ఆర్.ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో రాయపర్తి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రాయపర్తి మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిన చేసి ఉద్యమ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినబి.ఆర్.ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్ గారే నర్సయ్య రాయపర్తి గ్రామ మాజీ ఎం.పీ.టీ.సీ ఐత రాంచందర రాయపర్తి గ్రామ బి.అర్.ఏస్. పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ యాదవ్ఈ కార్యక్రమం లో బి.అర్.ఏస్. పార్టీ మండల ముఖ్య నాయకులు బందెల బాలరాజు,ఉబ్బని సింహాద్రి, చిన్నల ఉప్పలయ్య,చందు సతీష్,సంకినేని ఎల్లస్వామి,గారే బాబు, గారే వెంకన్న, గుగులోతు దేవా, గారే విష్ణు, గారే యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎవరు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనవద్దు.



**రాయపర్తి, ఫిబ్రవరి 17 ,ప్రజా జ్యోతి. :** స్థానిక వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ ఎన్నికల లో భాగంగా నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఉపాధ్యాయులు ఎవరు కూడా పాఠశాల వేళల్లోకాని బయట కానీ ఎన్నికల ప్రచారాలలో పాల్గొనవద్దని స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో వరంగల్ ,ఖమ్మం ,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా రాయపర్తి మండలం ఉపాధ్యాయ సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల వీళ్ళల్లో గాని బయటకాని ఉపాధ్యాయులు ఎవరు కూడా ఎన్నికల ప్రచారం చేయవద్దని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిక రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషన్ ఎంఈఓ రంగయ్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరు పాల్గొన్నారు.

# లంబాడీల ఆరాధ్య దైవం..సంత్ సేవాలాల్

**-కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధికి కట్టుబడి ఉంది**

**-సేవాలాల్ దేవాలయానికి సంగెం మండల కేంద్రంలో భూమిని కేటాయిస్తా..**

**-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**సంగెం,పిబ్రవరి17(ప్రజాజ్యోతి):** బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా శ్రీ సంత్ సేవాలాల్ నిలిచారని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం,సంఘ సంస్కర్త శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,గిరిజన సాంప్రదాయాల ప్రకారం ఉత్సవ నిర్వహణ కమిటీ,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బోగ్ బండార్ సమర్పించారు.అంతకుముందు లంబాడి నృత్యం,ఆటపాటలతో సేవాలాల్ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని,జంతుబలులు,మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని,ఆయన ఆశయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందనీ అన్నారు.త్యాగధనుడైన శ్రీ సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా విశ్వాసాన్ని పొంది,సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజుగా పేరుగాంచి,దేశ విదేశాలలోని బంజారాలచే నిత్యం భోగ్ బండారాతో పూజించబడుతున్నాడని అన్నారు.బాల్యం నుండే సేవా భావము కలిగి,శాకాహారిగా ,బ్రహ్మచారిగా,సంఘసంస్కర్తగా,బంజారాలో సంస్కరణకు ఎన్నో బోధనలతో బంజారాలో మనోధైర్యాన్ని పెంచారని,బంజారా జాతి ఉన్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన యుగ పురుషుడిగా









పేరుగాంచారని తెలిపారు.సేవాలాల్ దేవాలయానికి సంగెం మండల కేంద్రంలో భూమిని కేటాయిస్తామని,ఉత్సవాల నిర్వహణకు పరకాల నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం 3లక్షల 30వేల నిధులు వెచ్చించినదని,బంజారులు వీరంతా భూమిని,కష్టాన్ని,ధర్మాన్ని నమ్ముకున్నవారని అన్నారు.అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ అని,గిరిజన హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని,వారి కృషి మరువలేనిది అన్నారు.గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని,ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు.పండుగ వాతావరణం మధ్య వేడుకలు జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని,కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.గిరిజన తండాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సేవలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్,సేవలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ గుగులోతు వీరమ్మ గోపిసింగ్,మార్కెట్ డైరెక్టర్ బదవత్ నరసింహ నాయక్,ఎస్టీ సెల్ డైరెక్టర్ గుగులోత్ లక్ష్మణ్ నాయక్,అవినాష్ నాయక్,మోహన్ నాయక్,రాందన్ నాయక్,కోటి నాయక్,స్వామి నాయక్,తిరుపతి నాయక్,అనిల్ నాయక్ పూజారి రాంచంద్రు నాయక్,బొంద్య నాయక్,హరిలాల్ నాయక్,గోపి, రమేష్ నాయక్,ప్రశాంత్,భీమా నాయక్,కిషన్ నాయక్,శ్రీను నాయక్,భద్రయ్య నాయక్ మైబు నాయక్ అశోక్ నాయక్,కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నుండి బి.ఆర్.ఎస్ లోకి భారీగా చేరికలు.

**రాయపర్తి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి.:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండలం బాలునాయక్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అయిన భూక్య జగన్, కేశ, ఆదిత్య, అమ్మి, బుజ్జి, కైక, నీలా, కవిత, వినోద, సునీత తదితరులు బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినఎస్ .ఆర్ ఆర్.ఫౌండేషను చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డిఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎం.పీ.పీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,లేతకుల మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు జగన్, నలామాష సారయ్య, గూబ ఎల్లయ్య స్థానిక నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు.



**నడిగూడెం, ఫిబ్రవరి 17 ,ప్రజా జ్యోతి:**తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ ప్రజల సేవకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మాన్యశ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 వ జన్మదిన వేడుకలను మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం నడిగూడెం మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పల్లా నర్సిరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని తెలిపారు.తెలంగాణలో కెసిఆర్ పుట్టినరోజు ఒక పండుగ వాతావరణం గా మారింది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు. గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్. మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న రవి. మండల మైనార్టీ నాయకులు ఎస్కే జలీల్ షేక్ గౌస్. రఫీ. ఎస్.కె మౌలానా. బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సైదులు డాక్టర్, బడుగుల వెంకటేష్.బిరవల్లి సుధాకర్ రెడ్డి. గుంజ వీరబాబు, పల్లపు చిన్నులు, శ్రీరాముల సైదులు, చారాల నాగచారి, కన్నెబోయిన లింగయ్య, కన్నెబోయిన లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుడూర్ మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్ జన్మదిన వేడుకలు



మండలపార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి

**అడ్డగూడూర్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి) :** అడ్డగూడూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కె సి ఆర్ జన్మదినం సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడీ ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీగా బి ఆర్ ఎస్ శ్రేణుల మధ్య జన్మదిన వేడుకలను కేకు కట్ చేసి బాణసంచా కాల్చి నిర్వహించడం జరిగింది,.ఈ కార్యక్రమంలో మాజీ mpp దర్శనాల అంజయ్య ,మాజీ జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య,మాజీ pacs చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు,మాజీ మార్కెట్ చైర్మన్ మహేంద్ర నాథ్,మాజీ ఎంపీటీసీ జనార్దన్ రెడ్డి,మండల అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, మండల ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్,పట్టణ కార్యదర్శి గజ్జెల్లి రవి ,BRS యువ నాయకులు బాలెంల నరేందర్, చిప్పలపెల్లి నరేందర్,బాలెంల రామకృష్ణ ,సర్పంచులు, కడారి సైదులు, వెంకన్న,కుమారస్వామి,మాజీ ఎంపీటీసీ బట్ట వెంకటయ్య,BRS నాయకులు గురుమూర్తి, ,నిర్మల వెంకటేశ్వర్లు,ఇరుగు లక్ష్మణ్,పోలేపాక అబ్బులు, వరిగడ్డి లోకేష్,గుడెపు పరమేష్,గుడెపు నరేష్,బోనాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.....

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**సూర్యాపేట నియోజకవర్గం బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలను సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం,మెడికల్ కాలేజ్,ఎస్పి కార్యాలయం,బిఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ లను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ నూతనంగా సూర్యాపేట జిల్లాను ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం,మెడికల్ కాలేజ్,ఎస్పి కార్యాలయం నిర్మాణం చేసిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిలకు ధన్యవాదములు తెలిపారు.తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విసిగిపోయారని,తిరిగి కెసిఆర్ పాలన రావాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం పాలనలో అన్నిరంగాలలో వైఫల్యం చెందిందని,ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయడం లేదని అన్నారు.కాళేశ్వరం జలాలు విడుదల చేయక పోవడం వలన పంటలు ఎండిపోయి ప్రజలు కష్టాలు పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు,ప్రభాకర్ రెడ్డి,ఉప్పల ఆనంద్,జీడి భిక్షం,సవరాల సత్యనారాయణ,బూర బాలసైదులు,పుట్ట కిషోర్,నెమ్మది భిక్షం,గండూరి క్రపాకర్,కక్కిరేణి నాగయ్య,మడిపల్లి విక్రమ్,బత్తుల రమేష్,రేణుబాబు,కీసర వేణుగోపాల్ రెడ్డి,సునీల్ రెడ్డి,పూర్ణ శశికాంత్,రఫి,మహిళా నాయకులు కల్లెపల్లి మహేశ్వరి,కరుణశ్రీ,కనుకు రేణుక తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు







ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్లు బ్రెడ్ పంపిణి

ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**భువనగిరి,ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** భువనగిరి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ, భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగ భువనగిరి పట్టణ యువజన విభాగం నాయకులు సయ్యద్ ఆమెర్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేయడం జరిగింది అనంతరం మాజీ ఎమ్మెల్యే పైళ్ల,శేఖర్ రెడ్డి మాట్లాడుతు, ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవించే రోగులకు కెసిఆర్ ముఖ్యమంత్రి గా,ఉన్నప్పుడు బాలింతలకు,కెసిఆర్ కిట్ ఇచ్చేవారని,ఆసుపత్రి లో బాలింత లు చెబుతున్నారని గుర్తు చేసారు.అదే విధంగా కాంగ్రెస్,పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయడం లో విఫలమయ్యారని ఎద్దేవా చేసారు.అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మనసారా కోరుకున్నారు.రాబోయే రోజుల్లో మళ్ళీ అధికారం బి ఆర్ ఎస్ దే అని జ్యోత్సం చెప్పారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి.మాజీ గ్రంథాలయం చైర్మన్ జడల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,రైతు సమన్వయ సమితి మాజీ చైర్మన్ కొలుపుల అమరేందర్, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య మండల,అధ్యక్షులు జనగాం పాండు.కార్యదర్శి ఓం ప్రకాష్ మాజీ కౌన్సిలర్లు ఖాజా అజీమొద్దీన్,నాయకులు కుశంగుల రాజు తుమ్మల పాండు,తాడేం రాజశేఖర్, తాడూరి బిక్షపతి, అతికం లక్ష్మీ నారాయణ,ఎడ్ల సత్తిరెడ్డి, రైకలశ్రీనివాస్,సందెల సుధాకర్,మధు సూధన్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి,సుభాష్ మైనారిటీనాయకులు ఎండీ ఇస్మాయిల్,ఎండీ రహీం సూరజ్,ఎండీ అంజద్,ఎండీ నయీమ్,ఎండీ అమిర్ అలీ సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ జాతిపిత,తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు..

-హరితవనాల సృష్టికర్త,ఆకుపచ్చని తెలంగాణ రూపకర్త...

-బంగారు తెలంగాణ నిర్మాత,భావితరాల భరోసా..

-కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి..

-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్





**దేవరకొండ, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి )**ప్రజలతో నీరాజనాలు పొందిన తెలంగాణ జాతి పీత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ వద్ద తెలంగాణ జాతిపిత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవనీయులు కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా దేవరకొండ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్స్ వద్ద కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాతగా, ప్రజలకు అండగా మా గుండె నీ గుండెల్లో నిండిన ఇల్లు అని ప్రజల గుండెల్లో జనహృదయ నేతగా, రైతులకు రారాజుగా, రైతు బాంధవుడుగా, ఆసరా పింఛన్లతో అలుపెరగని నేతగా, తెలంగాణ రాష్ట్రమంతా నీటితో నింపి ప్రజల గుండెల్లో పోనిగి పొరులుతున నెలతల్లి గుండెలో అపరభగీరథుడిగా, భావి తెలంగాణ నిర్మాతగా, ఆడబిడ్డ కన్నీళ్లను తుడిచి కల్యాణ లక్ష్మీ తో కన్నతల్లితండ్రిగా,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు.ప్రజలతో నీరాజనాలు పొందిన మా తెలంగాణ జాతి పీత మా నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి అని ఆయన కోరారు.అనంతరం గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటడం నాటారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీ వీ ఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్,బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు పొట్ట మదు,గాజుల రాజేష్,మల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాశిరెడ్డి రవీందర్ రెడ్డి,జనీబాబా,మకాం చంద్రమౌళి, నల్లాగసు సత్యనారాయణ,ఇలియస్ పటేల్, మాజీ ఎంపీటీసీ సైదులు, బాబా,సత్తార్, నజీర్, జమీర్ బాబా,చాట్ల రాములు, గండూరి లక్ష్మణ్,జానీ, పగిడిమర్రి సతీష్, గుండాల వెంకట్, కొర్ర రాజేష్,పిటర్,లింగం, వినోద్, ఉమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# యావత్ జాతి మెచ్చిన నేత కెసిఆర్






### తుంగతుర్తిలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి) శ్రీ:** అలుపెరుగని పోరాటం చేసి విజయాన్ని ముద్దాడి జాతి జనులకు విముక్తి కలిగించి ఆత్మగౌరవ కలలు సహకారం చేసిన యావత్ జాతి మెచ్చిన నేత, హరిత వనాల సృష్టికర్త కేసిఆర్ అని సూర్యాపేట జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు అన్నారు. భారత రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దీపిక యుగేందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణకు మార్గదర్శి, జాతిపిత కెసిఆర్ అని అభివర్ణించారు. తెలంగాణ ఉన్నంతకాలం ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. సమాజంలో అన్ని వర్గాలు కేసీఆర్ ప్రభుత్వం హయాంలోని లబ్ధి పొందాయి అన్నారు. అధికార పార్టీ నేతలు కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని, ఏదో తెలంగాణ ప్రజలు ఆదమర్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి పరాభవం తప్పదని పేర్కొన్నారు. మళ్లీ తెలంగాణ ప్రజలు మార్పు కోరుతున్నారని కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ప్రైవేట్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు వృక్షార్చనలో భాగంగా రాష్ట్ర నాయకులు యుగంధర్ రావు ఇంటి ఆవరణంలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు,మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గాజుల యాదగిరి, గుండగాని దుర్గయ్య, గొపగాని రమేష్ గౌడ్, శ్రీనివాస్, తడకమల్ల రవికుమార్, ఎలెజర్, ఆంగోతూ నరేష్, చెరుకు పరమేష్, మల్యాల రాములు, గుడిపాటి వీరయ్య,ఉప్పుల నాగమల్లు యాదవ్, బానోతు విజయ్ కుమార్,వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు, గ్రామ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

# భక్తులు,ప్రజలకి అన్ని సదుపాయలు కల్పించాలి.





జాతరలో పారిశుద్ధ్యం తో పాటు త్రాగునీరు,విద్యుత్ సమస్య లేకుండా చూడాలి

కుటుంబ సమేతంగా పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న కలెక్టర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**దురాజ్ పల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతరలో రెండవ రోజు చౌడమ్మకి భోనాలు సమర్పణలో భాగంగా పెద్దగట్టు దేవాలయంను ఉదయం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్బంగా దేవాలయ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్,యాదవ పూజర్లు మర్యాదలతో స్వాగతం పలికారు.తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు నిబద్దతతో మొక్కులు చెల్లించే భక్తులకి,వచ్చే ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.భక్తుల రద్దీ పెరుగుతున్నందున దేవాలయం వద్ద క్యూ లైన్,మెట్ల ద్వారా వచ్చే భక్తులకి ఎలాంటి ఇబ్బందులు పడకుండా పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.గుట్ట పైన,క్రింద పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే భక్తులకి త్రాగునీరు,విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని సూచించారు.జాతర లో అధికారులు అందరు సమన్వయంతో తమకి కేటాయించిన సెక్టారులలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వేణు మాధవరావు,తహసీల్దార్ లు శ్యామ్ సుందర్ రెడ్డి,కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ప్రత్యేక అధికారులు,దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**


**కామారెడ్డి ప్రతినిధి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 17.** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు ప్రజావాణి లో (58 ) అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. భూ సమస్యలు, రైతు భరోసా, వ్యక్తిగత సమస్యలు వంటి దరఖాస్తులు రావడం జరిగాయి. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్ నాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.
జిల్లా, మండల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, తమ శాఖకు సంబంధించిన పనులను పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయిలోని అధికారులతో సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్లు ఎల్.ఆర్.ఎస్., ధరణీ వంటి వాటిని పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల పరిషత్ అధికారులు ప్రాపర్టీ టాక్స్, పారిశుధ్యం, సెగ్రిగేషన్ షెడ్స్, నర్సరీ, మొక్కల పెంపకం వంటి వాటిపై సమీక్షలు నిర్వహించి, చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలకు సంబంధిత శాఖల అధికారులు రిజైన్డర్స్ ఇవ్వాలని అన్నారు. వీటిపై త్వరలో సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర ఇంటింటి





కుటుంబ సర్వే లో ఇటీవల పాల్గొనని కుటుంబాల వివరాలు నేటి నుండి 28 వరకు ఇటీవల సర్వే లో నమోదు చేసుకొనని కుటుంబాల వివరాలు ఎంట్రీ చేసుకునే విధంగా ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందని తెలిపారు. సర్వే కు సంబంధించిన కుటుంబ వివరాలు నమోదు చేసుకునేందుకు మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాల్లో నిర్ణీత ఫాఫార్మాలో పూర్తి వివరాలు నమోదు చేసుకోవచ్చని, లేదా ప్రభుత్వం ఇట్టి విషయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 040- 21111111 నకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సదరు కుటుంబ వివరాలు తెలియజేయవచ్చని, అట్టి వివరాల ఆధారంగా ఆ కుటుంబం వద్దకు సిబ్బందిని పంపించి సర్వే వివరాలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి వచ్చే సమాచారాన్ని సంబంధిత మండల అధికారులకు పంపించడంబీజరుగుతుందని, వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేదా ప్రభుత్వ వెబ్ సైట్
http:// seeepcsurvey.cgg.gov.in
నుండి దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకొని పూర్తి వివరాలు నమోదు చేసి ప్రజాపాలన సేవా కేంద్రంలో అందించవచ్చని తెలిపారు. అట్టి వివరాలు ఆన్ లైన్ లో పొందపరాచడం జరుగుతుందని తెలిపారు.

## గొల్లపల్లిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు





**రామారెడ్డి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఆదేశాల మేరకు కార్యకర్తలు పెద్ద ఎత్తున పుట్టినరోజు కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగాతెలంగాణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమాన్ని నడిపించిన యోధుడు, రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు. అభివృద్ధి విప్లవానికి రూపకర్త,మిషన్ భగీరథతో స్వచ్ఛమైన నీరు అందించిన నాయకుడుకాళేశ్వరం ద్వారా నీటి సరఫరాకు శాశ్వత పరిష్కారం చూపిన నేత,ఆరోగ్యశ్రీ, కల్యాణలక్ష్మి, రైతు బంధు, రైతు బీమా, దళిత బందు,లాంటి సంక్షేమ పథకాల ఆవిష్కర్త,తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా, ప్రగతి రాష్ట్రంగా మార్చిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావ్ జన్మదిన సందర్భంగా గొల్లపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రీన్ ఛాలెంజ్ మండల ఇంచార్జ్ మరియు గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య పాల మల్లేశ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షుడు మర్రి భూమయ్య, మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు జీర్ల సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు జీర్ల అదిరెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జీర్ల సుమన్,సీనియర్ నాయకులు మస్కట్ నారాయణ రెడ్డి, భీరయ్య, గొల్ల నారాయణ, జీర్ల శ్రీకాంత్, గొల్ల నవీన్, సింగరాయపల్లి నారాయణ, జోగు నవీన్, మర్రి భూపతి, జీర్ల నితిన్, వజ్జపల్లి నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## మాచారెడ్డి మండల కేంద్రంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



**కామారెడ్డి ప్రతినిధి ప్రజా జ్యోతి (మాచారెడ్డి) ఫిబ్రవరి 17.:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి 71.వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ మాచారెడ్డి మండల అధ్యక్షుడు పగడాల బాలచంద్రం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భూక్య హాంజినాయక్, గజ్యానాయక్ తండా మాజీ ఉప సర్పంచ్ తోకల కిషన్, మాచారెడ్డి మండల జనరల్ యూత్ జనరల్ సెక్రెటరీ చల్ల క్రిష్ణ రెడ్డి,సెక్రటరీ భూక్యా భాస్కర్, మండల కోప్షన్ అబ్దుల్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీజ్, ఎజాజ్, సాయిరాం, తమ్మ శ్రీనివాస్, ఘన్పూర్ మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మల్లేష్, మాచారెడ్డి మాజీ సర్పంచ్ అంబటి నారాయణ,కాకుల గుట్ట సర్పంచ్ హెంలానాయక్, అక్కపూర్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, దేవరాజు, పాల్వంచ మాజీ ఎంపీటీసీ శేఖర్, లచ్చపేట బిఆరెఎస్ నాయకులు దేవరాజు, నాగరాజు, రవి, రూప్సింగ్, దూజీరం అజీమ్, రాజు, జైనులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తాన్ని అందజేసిన సాయి.

**-సంవత్సరానికి మూడుసార్లు రక్తదానం చేస్తూ ఆదర్శం..**

**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.**

**కామారెడ్డి ప్రతినిధి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 27.:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై లక్ష్మి (38) బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో నిజామాబాద్ రక్తదాతల సమూహ నిర్వాహకులు తెలంగాణ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న



సాయి వెంటనే స్పందించి బి పాజిటివ్ రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో అత్యవసరంగా రక్తం అవసరమైనప్పుడు కావలసిన వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడమే కాకుండా,తన వంతు బాధ్యతగా సంవత్సరానికి మూడుసార్లు రక్తదానం చేస్తున్న సాయి కి ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.

## ఆరోగ్యం సహకరించక బీర్కూర్ సొసైటీ చైర్మన్ కొల్లి గాంధీ రాజీనామా.

**ప్రజా జ్యోతి ఆర్ సి, బీర్కూర్ ఫిబ్రవరి 17.:** బీర్కూర్ ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్ గాంధీ ఆరోగ్యం సహకరించక రాజీనామా చేసినట్లు సొసైటీ కార్యదర్శి విటల్ తెలిపినప్పటికీ గతంలో జనరల్ బాడీ సమావేశంలో జరిగిన జమా ఖర్చుల ఒక తౌకల విషయంలో రైతులు నిలదీయడంతో ఆయన నిన్న తీసుకున్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. చైర్మన్గా కొనసాగిన కొల్లి గాంధీ తన పదవి కాలం ఉన్నంతవరకు ప్రభుత్వం ద్వారా వచ్చే జీతం కూడా తీసుకోకుండా , తన సొంత ఖర్చులతో రైతుల కొరకు సేవ చేశాడని, కొంతమందికి ఆయనపై సదాభిప్రాయం లేక ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పాలకవర్గానికి ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించినప్పటికి ఆరోగ్య రీత్యా రాజీనామా లేఖను




కార్యదర్శికి అందజేశారు. జిల్లా డీసీఓ రాజీనామా లేఖను ఆమోదించినట్లు కార్యదర్శి వెల్లడించారు.

## కేజీబీవీ బాలికల వసతి గృహంలో ఆరోగ్య శిబిరం





**రాజంపేట ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల వసతి గృహంలో సోమవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారని వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఈ శిబిరంలో 224 మంది బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించగా, 67 మందికి అవసరమైన మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శ్రీ వాణి, సూపర్వైజర్ మంజూర్, ఏఎన్ఎంలు నాగలక్ష్మి, సబిత పాల్గొన్నారు.

## రాత్రివేళ హెూటళ్ళ నిర్వాహణ కోసం ఎమ్మెల్యేకు వినతి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగరంలో హెూటళ్ళ నిర్వాహణ కోసం రాత్రి 12 గంటల వరకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ హెూటల్, రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. నిజామాబాద్ నగరంలో రాత్రి 10:30కే హెూటళ్ళను, రెస్టారెంట్లను మూసివేయాలని వచ్చిన ఉత్తర్వుల వల్ల తమ వ్యాపారం దెబ్బతింటుందని వారు తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు సర్వీస్ చేసే అవకాశం లేకుండాపోతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనల ప్రకారం అధికార యంత్రాంగం చేపట్టిన చర్యల విషయంలో పునరాలోచన చేయాలని కోరారు. నగరంలో శాంతిభద్రతల విషయంలో ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో హెూటళ్ళను అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచే విషయంపై అధికార యంత్రాంగంతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని



కోరారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికార యంత్రాంగంతో మాట్లాడి హెూటళ్ళ నిర్వాహణ సమయాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తానన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అధ్యక్షులు గంగారెడ్డి, ఉపాధ్యక్షులు అక్బర్ ఆలీ, ప్రధానకార్యదర్శి సంపత్ రెడ్డి, కోశాధికారి సుమన్, సంయుక్త కార్యదర్శి మహ్మద్ ఆలీ తదితరులున్నారు.

## కులగణనలో ప్రజలు చురుకుగా పాల్గొనాలి: ఎంపీడీవో రఘురాం



**రాజంపేట, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** కులగణన ప్రక్రియలో ముందుగా పాల్గొనని వారు ఈ నెల 16 నుండి 28 వరకు తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని రాజంపేట ఎంపీడీవో రఘురాం సోమవారం తెలిపారు. ప్రజా పాలన కేంద్రాలు మరియు సిటిజెన్ సర్వీస్ కేంద్రాల ద్వారా వివరాలు అందజేయవచ్చని సూచించారు. గతంలో అవకాశం కోల్పోయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కులగణన సమాజానికి ప్రయోజనకరమని, అందరి సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు.

## మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్ అర్బన్ ఎమ్మెల్యే





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ ఫిబ్రవరి 17 : వైశ్య కుల గురువు శ్రీ సంస్థాన్ హాళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హాళ దీపుర వామనాశ్రమ మహాస్వామి వారి మంగళ శాసనములతో మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం నగరంలోని ఆర్యవైశ్య సంఘం కిషన్ గంజ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని శ్రీ సంస్థాన్ హాళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హాళదీపుర వామనాశ్రమ మహాస్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్వామి దివ్య మంగళ శాసనములతో అమ్మవారికి విశేష వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి మూలమంత్ర శ్రీ సూక్త సంపుటీకరణ పారాయణ హెూమం, ఆర్యవైశ్యుల కుటుంబాల్లో పిల్లల వివాహాలు ఆలస్యముగా జరగడము దృష్టిలో ఉంచుకొని వివాహము కాని అమ్మాయిలు,అబ్బాయిల సత్సంకల్పముతో ఉదయం సామూహిక గిరిజా కళ్యాణము, అమ్మవారికి 108 దంపతులచే విశేష సామూహిక లక్ష పుష్పార్చన, పూజ్యస్వామి వారి అనుగ్రహ భాషణము, మంగళహారతి, మహామంత్ర పుష్పము,మహదాశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు పార్శి ఆత్మరాం గుప్తా,పెద్ది రాజేందర్ గుప్తా,పెండ్యాల శ్రీనివాస్ గుప్తా,పాల్తి రవికుమార్ గుప్తా,పార్శి రాఘవేందర్ గుప్తా, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై అధికారుల స్పందన



**రాజంపేట ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** రాజంపేటలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలను స్వయంగా విని, పరిష్కార చర్యలు తీసుకునేందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రఘురాం, మిషన్ భగీరథ ఏఈ రజిత, పీహెచ్‌సీ సూపర్వైజర్ మంజూర్, ఎక్స్ హెడ్ కానిస్టేబుల్ మోహిద్దీన్, పంచాయతీ రాజ్ శాఖ టైపిస్ట్ అనంత్, హెల్త్ విభాగం ప్రతినిధి వినయ్ పాల్గొన్నారు. అధికారులు ప్రజల నుంచి పలు సమస్యలను స్వీకరించి, తక్షణ పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు.

## గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలి



**ప్రజా జ్యోతి ఆర్సి బీర్కూర్ ఫిబ్రవరి 17. :** గ్రామపంచాయతీల్లో నిధులు లేనందున పరిపాలని పరంగా.. మౌళిక వసతుల పరంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నామని బీర్కూరు పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీవో భాను ప్రకాష్ కు వినతి పత్రం అందజేశారు. ఇప్పటివరకు తాము ఖర్చు చేసిన డబ్బులు ఈనెల 28 లోగా ఇప్పించగలరని కోరారు. నిధులు విడుదల చేయనియెడలి గ్రామ పంచాయతీ నిర్వహణ చేయలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సతీష్, శ్రీనివాస్, దివ్యభారతి, గురునాథ్, మోహన్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**ప్రజా జ్యోతి, ఆర్ సి, బాన్సువాడ ఫిబ్రవరి 17. :** బాన్స్వాడ మండలంలోని బోర్లం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మూడు రోజుల క్రితం జరిగిన విద్యార్థిని ఉపాధ్యాయుల పర్యవేక్షణ లోపం వల్ల కిడ్నాప్ కావడంతో, ప్రతి తరగతి గది, పాఠశాల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే బాలికలకు భద్రత ఉంటుందని ,సోమవారం సబ్ కలెక్టర్ కిరణ్మయికి విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రం అందజేశారు. గురుకుల బాలికల పాఠశాలలో పురుష



ఉపాధ్యాయులను తొలగించి మహిళా ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సబ్ కలెక్టర్ , విద్యార్థుల తల్లిదండ్రుల సమస్యలను, సలహాలను విని సానుకూలంగా స్పందించారు.

# పట్టణ వ్యాపారస్తులకు మూడు రోజులు గడువు

**నిషేధిత ప్లాస్టిక్ మీ దగ్గర దొరికితే 10,000 జరిమానా**

**పట్టణ మున్సిపల్ కమిషనర్**





**జహీరాబాద్, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ పట్టణములో సోమవారం జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలో ఉన్నటు వంటి టిఫిన్ సెంటర్స్, హెూటల్స్, రెస్టారెంట్స్ ఫంక్షన్ హాల్స్ కి మున్సిపల్ కమీషనర్ పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నాడు ఏర్పాటు చేసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ దీనికి సంబంధించిన టిఫిన్ సెంటర్స్, హెూటల్స్, రెస్టారెంట్స్ ఫంక్షన్ హాల్స్ కు మీకు సంబంధించిన వ్యాపార సమూహం నందు ఉత్పత్తి అయినటువంటి చెత్తను తడి మరియు పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనంలో వెయ్యాలి అని మున్సిపల్ అధికారి సూచించారు. దీనికి మీకు మూడు రోజుల గడువు అనగా 20-02-2025 వరకు గడువు విధించారు లేనిచో తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ఇవ్వవలెను లేనిచో రూ.500/- వరకు జరిమానా ఇస్తామని హెచ్చరించారు. అదేవిధంగా సి %డ% డి ఏం ఏ.టీ.జి స్టేట్ హైదరాబాద్ ఆదేశాల మేరకు 120 మైక్రాన్స్ వరకు ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నందున ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి అన్ని సమూహాల యందు ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలి0చవలెను దీనికి సంబంధించి మున్సిపల్ అధికారులు రైడ్స్ నిర్వహించి నిషేదిత ప్లాస్టిక్ మీ దగ్గర దొరికినచో రూ.10,000/- వరకు జరిమానా విధించి దొరికిన ప్లాస్టిక్ ను సీజ్ చేసి మీ వ్యాపార లైసెన్స్ ను రద్దు చేయడ0 జరుగుతు0ది వ్యాపారము నకు సంబంధించిన 2024-25 ఆర్థిక సంవత్సరమునకు డి %డ%ఓ ట్రేడ్ లైసెన్స్ ను తీసుకొనవలెను తీసుకున్న వారు డి %డ%ఓ ట్రేడ్ లైసెన్స్ ను రెన్యువల్ చేసుకోన గలరని కమీషనర్ పురపాలక సంఘం జహీరబాద్ ఆదేశించారు.

# చెయ్యి పడితే..రాయి శిల్పమే

**దేవుళ్ల విగ్రహాల తయారీలో దిట్ట వడ్ల నర్సింలు**

**రౌతుల పై అబ్బుర పరిచే డిజైన్లు**

**ద్వార బంధాలు, ఇంటి తలుపులపై అబ్బురపరిచే డిజైన్లు**





జహీరాబాద్, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )ఆయన చెయ్యి పడితే రాయి శిల్పం కావాల్సిందే. రౌతులపై పలు డిజైన్లు, దేవుళ్ళ విగ్రహాలకు, చెక్కలపై పలు డిజైన్లులకు సొగసులు దిద్దుతాడు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజక వర్గం ఝరాసంగం మండల కేంద్రానికి సంబంధించిన వడ్ల నర్సింలు రౌతులపై దేవుడి విగ్రహాలు తయారుచేసి విక్ర యిస్తాడు. గత 30 సంవత్సరాల నుండి ఝరాసంఘం మండల కేంద్రంలో దేవుడి విగ్రహాలు తయారు చేస్తున్నాడు. ఝరా సంఘం మండల కేంద్రంలోని ఒక గదిలో టేకు, వేగి, చెక్కలను తీసుకొని వాటి పై స్కెచ్ డిజైన్ వేసుకుని అనంతరం దేవుడి చిత్రపటాన్ని బ్లేడ్లతో చెక్కను తొలుస్తూ డిజైన్లు వేయడం ప్రారంభించాడు. అనంతరం కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్దపెద్ద రౌతులను తీసుకొచ్చి దేవుడు విగ్రహాలను తయారు చేయడం ప్రారంభించాడు. సంగారెడ్డి జిల్లా నుండి కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర జహీరాబాద్, ప్రాంతాల నుంచి సైతం అతని వద్దకు ప్రజలు వచ్చి దేవుడి విగ్రహాల తయారీకి ఆర్డర్ ఇస్తున్నారు. వడ్ల నర్సింలు తొలుతగా ద్వారబంధాలు, ఇంటి తలుపుల పై మాత్రమే డిజైన్లు వేసేవారు. ఆ తర్వాత నంది విగ్రహం, ఈశ్వరుని దేవుళ్ళ మీద కొనసాగించారు. అదే జీవనాధారం, వడ్ల నర్సింలు, ఝరాసంగం చెక్కలపై, రౌతులపై, పలు డిజైన్లు వేయడంలో శిక్షణ పొందాను. ఆ తర్వాత ఇదే జీవనాధారంగా మారింది. సుత్తి, చేన్ని సహాయంతో రౌతును డిజైన్ కు అనుగుణంగా చెక్కి అందమైన దేవుడి విగ్రహాలను తయారు చేస్తున్నాను. ఈ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నాను. పెద్దపెద్ద మిషన్లు రావడంతో కొంతవరకు పని తగ్గింది. అయినా నాగిరాకీ నాకుంది. ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందిస్తే మరిన్ని విగ్రహాలను తయారు చేస్తానని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాను. లింగం, ఆంజనేయ స్వామి విగ్రహం, గ్రామ దేవతల విగ్రహాలు, భారత విగ్రహాలు, సింహ వాహనం, శేష వాహనం, హంస వాహనం, గరుడ వాహనం, మనిషి విగ్రహాలు, ఆర్డర్పై ఎవరు ఏది చెప్పినా నర్సింలు రౌతుపై విగ్రహాలను తయారు చేస్తాడు. ఈ వృత్తికి మంచి ఆదరణ లభిస్తుందని ఆయన చెబుతున్నాడు. తనను ప్రభుత్వపరంగా ఆర్థికంగా ఆదుకుంటే మరిన్ని విగ్రహాలను తయారు చేస్తానని ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నాడు. వడ్ల నర్సింలు ఝరాసంగం విక్రయానికి సిద్ధంగా ఉన్న విగ్రహాలు.

## కిలో టమాటా 2 నుండి 3 రూపాయిలు లబోదిబో మంటున్న రైతులు





**జహీరాబాద్, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )** ఆకాశాన్నంటిన టమాటా ధరలు ఇప్పుడు పాతాళానికి పడిపోయాయి. జహీరాబాద్‌లో దిగిరానంటున్న టమాటా రేటు.. కర్నూలులో మాత్రం రైతుల కంట కన్నీళ్లు తెప్పిస్తోంది.వందకు పైగా పలికిన టమాటా.. ఇప్పుడు 2 నుండి మూడు రూపాయిలు కూడా పలకకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.పంటను పారబోసి ఆందోళన చేస్తున్నారు. జహీరాబాద్‌లో సంగారెడ్డి జిల్లా ఝరా సంగం మార్కెట్‌లో టమాటా ధర దారుణంగా పతనమైంది. కిలో 2 నుండి మూడు రూపాయిల కూడా పలకడం లేదని రైతులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు .జత బాక్సులు 40 రూపాయలకు కూడా కొనడం లేదని రైతులు వాపోతున్నారు. గిట్టుబాటు ధర కాదు కదా కోత ధరలు కూడా రావడం లేదంటున్నారు. రైతులు. మార్కెట్ బయటే పంటను పారబోశారు అన్నదాతలు. దీంతో, పెట్టుబడు, కిరాయిలు.. ఇలా ఏవీ దక్కకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. కూలీలు, రవాణా ఖర్చులు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, జహీరాబాద్ నారాయణఖేడ్ సంగారెడ్డి మార్కెట్‌లో డిమాండ్ లేకపోవడంతోనే టమోటా ధర తగ్గిందం టున్నారు వ్యాపారులు.. కానీ, మద్దతు ధర లేదని రైతుల ఆవేదన చెందున్నారు.. నిన్నటి దాకా బయటి మార్కెట్ లో కిలో టమోటా రూ.30 వరకు పలికింది.. కానీ, ఉన్నట్టుండి 2 నుండి మూడు రూపాయి లకి పతనం కావడంతో.. ఎంతో కష్టపడి టమోటా పండించి.. మార్కెట్‌కి చేర్చితే.. కనీసం కూలీ డబ్బులు కూడా రావడం లేదు. టమోటాను మార్కెట్‌కి తరలించే రవాణా ఖర్చులు కూడా రావడం లేదంటూ రైతులు కన్నీరు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. నిన్న మొన్నటిదాకా కిలో పది రూపాయలు నుండి 20 రూపాయలు పలికిన టమోటా ధర ఒక్కసారిగా కుప్పకూలడంతో టమోటా రైతులు లబోదిబోమంటున్నారు. గత కొద్ది రోజుల కిందట జత బాక్స్ 1500 నుండి 2000 పలికిన టమోటా ధర ప్రస్తుతం జత బాక్సు 40 కూడా ధర లేకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టమోటా రైతుల దుస్థితి లాటరీ లాగా తయారయిందని కనీస రవాణా ఖర్చులు కూడా రావడంలేదని టమోటా తెంచిన కూలీలు కూడా రావడంలేదని రైతులు మండిపడు తున్నారు. హైదరాబాద్ టమోటా రావడంతో పత్తికొండ టమాటాకు ధర పలకడం లేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మరో వారం రోజుల్లో టమోటా ధర లేకపోతే మార్కెట్ పరిస్థితి ఎలా ఉందని మార్కెట్ వ్యాపారులు అంటున్నారు.

## కెసిఆర్ జన్మదిన సందర్భంగా మల్లన్న ఆలయం ఆవరణలో మొక్కలు నాటిన మల్గి తాజా మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి



**జహీరాబాద్, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ న్యాల్కల్ మండల మల్గి గ్రామ సమీపన తెలం గాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా మల్గి మల్లన్న ఆలయ ఆవరణలో మొక్కలను నాటి జన్మదిన శుభాకాం క్షలు తెలపడం జరి గింది. సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన ఘనత కేసిఆర్ దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్దా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మారుతి, మహేష్, వెంకట్, పాండురంగ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ వాటర్ సప్లయి వర్కర్స్



**సీఐటీయూ నుండి ఏఐటీయూసీ లో చేరిక**

**జహీరాబాద్, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )** సోమవారం మునిసిపల్ వాటర్ సప్లయి వర్కర్స్ సీఐటీయూ యూని యన్ నుండి ఏఐటీయూసీ యూనియన్ లో చేరడం జరిగింది. ఏఐటీయూసీ డివిజన్ కార్య దర్శి కె.నర్సిములు వారికి ఏఐటీయూసీ కార్యాలయంలో కండు వాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వా నించారు. అనంతరం సమావేశంలో కార్మికులను ఉదేశించి ప్రసంగిస్తూ కార్మికుల సమస్యల పై ఏఐటీయుసి అనునిత్యం పోరాడు తుందని వారి సమస్యలపై అనునిత్యం ముందుంటుం దని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వెతిరేక విధానాల పై ఉద్యమించ వలసిన పరిస్థితి ఎంతైనా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టా లను నాలుగు కొదులుగా విభజించి కార్మికుల హక్కు లను కలరాస్తుందని కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించి కార్మికుల హక్కులను కలరస రని అన్నారు. బ్యాంక్ కింగ్ మరయూ రైల్వే, నేవి, టెలిఫోన్, భేల్, విమానయాన రంగం అన్ని సంస్థలను నిర్వర్యం చేసి కార్మికుల జీవితాలను రోడ్ పాల్ చేశారని అన్నారు. జహీరాబాద్ మునిసిపల్ అధికారులు కార్మికులకు సంబంధించి పిఎఫ్ మరియూ ఇఎస్ఐ లకు సంబంధించిన సమస్యను పరిష్కరించ డంలో అధికారులు నిమ్మకు నీరెతనట్లు వ్యవరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్క రించాలని లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతా మని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. యూనియన్ చేరిన వారు రమేష్, గౌస్, సలీమ్, విటల్ రెడ్డి, రవి, సురేష్, జాన్, సుదర్శన్, కృష్ణ. బాబులు, గణేష్, వెంకట్, అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పేరున ప్రత్యేక పూజలు

**పీఠాధిపతులకు సన్మానం**

**వైదిక విద్యార్థుల పుస్తకాల పంపిణీ**



**జహీరాబాద్, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 71వ పుట్టినరోజు సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఝరా సంగం మండలం లోని బర్దిపూర్ దత్తక్షేత్రంలో జహీరాబాద్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ సుభద్రమ్మ ట్రస్ట్ అధ్యక్షులు నామ స్రవంతి రవికిరణ్ ఆధ్వర్యంలో కెసిఆర్ గోత్రనామాలతో సోమవారం జ్యోతిర్లింగాలకు, దత్తాత్రేయ స్వామి వారికి, రేణుక మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ 1008 అవధూత గిరి మహారాజ్, మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ లకు వస్త్రాలు సమర్పించి సన్మానించారు. 100 మంది వైదిక పాఠశాల విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ చేశారు. కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని పీఠాధి పతులు వైదిక పాఠశాల విద్యార్థులు, ఆశీర్వదించారు.

## ఘనంగా గులాబీ బాస్ జన్మదిన వేడుకలు..



**వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసిన ఘనత కేసిఆర్ ది..**

**కెసిఆర్ మళ్ళీ సీఎం కావాలని రైతుల ఆకాంక్ష...**

**బిఆర్ఎస్ నాయకుడు కోదండ కృష్ణ గౌడ్**

**బిఆర్ఎస్ నాయకుడు మోహన్ రెడ్డి.**

**మెదక్ జిల్లా వెల్దుర్తి:- (ప్రజా జ్యోతి) ప్రతినిధి ఫిబ్రవరి 17 :** తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ అధినేత జన్మదిన వేడుకలు వెల్దుర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు.రైతు బాంధవుడిగా, రైతు పక్షపాతిగా నాడు సీఎం కేసీఆర్ అనేక పథకాలు పెట్టి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశారన్నారు.జనహృదయ నేత నిండు నూరేళ్లు జీవించాలని, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శాఖాహారం శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రతాపరెడ్డి, గ్యాస్ శ్రీనివాస్ రెడ్డి, జెగ్గ అశోక్, నాలా చెరువు శ్రీనివాస్ గౌడ్, తోట నరసింహులు, కమ్మరి శ్రావణ్, చల్ల మహేష్, బబ్బురు సత్యనారాయణ గౌడ్ మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బీఅర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జహీరాబాద్, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )**బీఅర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఅర్ జన్మదిన సందర్భంగా జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామంలో సోమవారం కేసిఅర్ సైన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో టిఎస్ ఎస్ సీసీడిసి మాజీ చెర్మెన్ వై.నరోత్తం ముఖ్య అతిధిగా పాల్గొని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చెర్మెన్ మస్చెందర్, చంద్రకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లతో కలిసి జన్మదిన కేక్ ను కట్ చేసి, బాణాసంచా కాల్చి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వై.నరోత్తం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర పాలన పట్ల ప్రజలు పూర్తిగా విసిగిపోయారని కాంగ్రెస్ పాలన పూర్తిగా వైఫల్యం చెందిందని ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం చేతకావడం లేదని అన్నారు. తన ప్రాణాలను సైతం అడ్డం పెట్టి తెలంగాణా సాధించిన నేత కేసీఆర్ ని ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజా క్షేమం కోరిన ఏకైక నాయకుడు కేసీఆర్ అనీ ప్రజలు కేసీఆర్ పాలనను కోరు కొంటున్నారని వచ్చేది కేసీఆర్ పాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో యం. అనిల్, బి.క్రిష్ణ, బింరావ్, టి.నర్శింలు, గులాం, ముల్తానీ, బి.నర్శింలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన ఘనత కేసిఆర్ దే

**జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి**

**జిల్లా కార్యాలయం లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**





**మెదక్ (ప్రజాజ్యోతి )** సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన ఘనత కేసిఆర్ దేనని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి అన్నారు.సోమవారం నాడు జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ 71 వ జన్మదిన వేడుకలు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, బిఅర్ఎస్ పార్టీ శ్రేణుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం పార్టీ శ్రేణులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. 71 వ జన్మదిన పురస్కరించుకొని మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు... ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఅర్ ఆయురారోగ్యాలతో 100 సంవత్సరాలు జీవించాలని పునర్ వైభవంతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని తెలిపారు... అధికారం కోల్పోయిన కేసీఆర్ను మళ్ళీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సమయత్త మవుతున్నారని పేర్కొన్నారు..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందన్నారు.. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి కృష్ణారెడ్డి,తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, జయరాజ్,విశ్వం,పట్టణ పార్టీ కో కన్వీనర్లు కృష్ణ గౌడ్ లింగారెడ్డి, జుబేర్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజా గౌడ్, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం, చంద్రకళ, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,నాయకులు చింతల. నర్సింలు, మోచి. కిషన్,సాదిక్, సాయిలు, శ్రీకాంత్, కండెల సాయిలు, నగేష్, కిషన్, గట్టేష్, పాపయ్య, కిషన్, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్ , ఫాజిల్,ఇస్మాయిల్,సాప. సాయిలు, మేకల సాయిలు, సాప.శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, మోహన్,శ్రీనివాస్, యాదగిరి, నారాయణ,సురేష్, రంజిత్ నాయక్, లడ్డు నాయక్, అమీర్ చాంద్ పాషా ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలు పణంగా పెట్టిన దీశాలి కెసిఆర్

**డివిజన్ అధ్యక్షులు అందోజు సత్యం చారి**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి )** మా కొలువులు నిధులు నియామకాలు త్రాగునీరు సాగునీరు మా వాటా మాకే దక్కాలంటూతెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో బ్రతకాలంటే స్వరాష్ట్ర సాధన తప్పనిసరి అని ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టితెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జాతిని ఏకం చేసితెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన ఘనత తెలంగాణ ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందని హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అందోజు సత్యం చారి అన్నారు.సోమవారం మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనం లక్కీ హోటల్ సమీపంలో అందోజు సత్యం చారి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం కెసిఆర్ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి వేడుకలను జరుపుకున్నారు.అనంతరం నందనవనం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు,ఈ సందర్భంగా అందోజ సత్యం చారి మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు.భారతదేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా తెలంగాణ అభివృద్ధి చేశారన్నారు.తెలంగాణ అంటే కెసిఆర్ కెసిఆర్ అంటే తెలంగాణ అనే విధంగా ఆయన సుపరిపాలన కొనసాగించారన్నారు.ఈ కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ పద్మానాయక్ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నగరంలో ఎత్తైన ఆకాశహర్మ్యం ప్రణవ వన్ హైదరాబాద్ ఫేజ్-2కు భూమిపూజ

- వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన, క్లబ్ హౌస్ ఓపెనింగ్ కూడా..
- అందమైన డిజైన్, పర్యావరణ అనుకూలం దీని ప్రత్యేకతలు

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** నగరంలో ఎత్తైన ఆకాశహర్మ్యం ఇంకొకటి రానుంది.గతంలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ లో ఎత్తైన ఆకాశహర్మ్యం కట్టిన ప్రణవ గ్రూప్ వాళ్లే ఈ భవన నిర్మాణానికి కూడా పూనుకున్నారు. అందులో భాగంగా ఎత్తైన ఆకాశహర్మ్యం ప్రణవ వన్ హైదరాబాద్ ఫేజ్-2కు సోమాజిగూడలో భూమి పూజ చేశారు.ఇదే ప్రదేశంలో అత్యంత వైభవంగా వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన జరిగింది. క్లబ్ హౌస్ ఓపెనింగ్ కూడా చేశారు. ఎకరం విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో 95 సూపర్ లగ్జరీ నివాసాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రణవ గ్రూప్ చైర్మన్ రవి కుమార్ గుప్తా మాట్లాడుతూ ఇవి పట్టణ జీవనానికి సరికొత్త నిర్వచనంగా నిలుస్తాయన్నారు. ఈ ప్రాజెక్ట్ హరిత, పర్యావరణ అనుకూలంగా నిర్మాణం జరుగుతుందన్నారు. ఆకర్షణీయమైన రూపకల్పనతో పాటు సుస్థిరతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా దీనిని డిజైన్ చేశామన్నారు. ప్రత్యేకంగా ప్రపంచ స్థాయి క్లబ్ హౌస్ ను రూపొందించామన్నారు.ఇది అమెరికా, యూరప్ దేశాల్లోని



అత్యుత్తమ జీవనశైలికి అనుగుణంగా అద్భుతమైన సౌకర్యాలతో ఉంటుందన్నారు. నగరం నడిబొడ్డున ప్రణవ వన్ హైదరాబాద్ ఫేజ్-2 కలదన్నారు. ప్రసిద్ధ షాపింగ్ మాళ్లు, వినోద కేంద్రాలు, ప్రీమియం ఆరోగ్య సేవలు, ప్రముఖ ప్రదేశాలకు సులభంగా చేరుకునే విధంగా కనెక్టివిటీని కలిగి ఉందన్నారు. విశిష్ట నిర్మాణ శైలితో అత్యుత్తమ సౌకర్యాలతో నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మారనుందన్నారు. సోమాజిగూడలో ప్రణవ వన్ హైదరాబాద్ ఫేజ్-1 ఘన విజయం సాధించిందని తెలిపారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలు, అత్యుత్తమ డిజైన్ వల్ల వినియోగదారుల నుంచి అద్భుత స్పందన వచ్చిందన్నారు. ఈ ఉత్సాహాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఫేజ్-2ను ప్రారంభించామన్నారు. అసాధారణ ఆర్కిటెక్చర్, విలాసవంతమైన సౌకర్యాలు, అత్యాధునిక ఫీచర్లతో పట్టణ జీవనానికి సరికొత్త అర్థం ఇవ్వనుందన్నారు.ఈ సందర్భంగా ప్రణవ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ మా ప్రత్యేకమైన టవర్లు పర్యావరణ హిత నిర్మాణ వస్తువులు, ఆధునిక గ్రీన్ టెక్నాలజీతో రూపుదిద్దుకుంటున్నాయని చెప్పారు. పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తూ జీవన సౌలభ్యాన్ని, ఆధునికతను పెంచేలా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా రూపొందించామని తెలిపారు. సుస్థిరతను విలాసంతో కలిపి బాధ్యతతో కూడిన భవిష్యత్తును నిర్మిస్తున్నామని చెప్పారు. ఫేజ్-1లో మా వినియోగదారులకు ఇచ్చిన వాగ్దానానికి మించి చేశామన్నారు. తద్వారా వారి అంచనాలను మించిపోయామన్నారు. ఆ నిబద్ధతే ఫేజ్-2కు అపారమైన ఆదరణ రావడానికి కారణమైందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సెంట్రల్ హైదరాబాద్‌కు అవసరమైన 'ఏ' గ్రేడ్ కమర్షియల్ స్పేస్‌ను అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల, వ్యాపారులు పడమర వైపు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**రాయికోడ్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** : భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను రాయికోడ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్ఠల్ ఆధ్వర్యంలో జన్మదిన సందర్భంగా కార్యకర్తలతో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని అన్నారు.తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని, రాష్ట్రం కోసం ప్రాణా త్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని అన్నారు. ప్రాంతాల అతీతంగా అభివృద్ధి, అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని తెలిపారు. ప్రజలు కన్న కలలు సహకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మల్లేశం కురుమ, ఆలయ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, ఆబేద్ అలీ, కాశీ బసవరాజ్, అంజి,సంగమేశ్,రవి, హనుమంతరావు, సందీప్ స్వామి,ఆరిఫ్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ సాధించడం ఎలా " అనే అంశంపై GNITS , హైదరాబాద్‌లో సదస్సు.




**హైదరాబాద్, 17 ఫిబ్రవరి 2025:** "మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ సాధించడం ఎలా " అనే సదస్సును జి. నారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ లో విజయవంతంగా నిర్వహించబడింది. వింగ్స్ మీడియా మరియు G5 మీడియా గ్రూప్ సంయుక్తంగా 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు .యూపీఎస్సీ మాజీ చైర్మన్ డా. డి.పి. అగర్వాల్ విద్యార్థులతో మాట్లాడుతూ , సివిల్ సర్వీసెస్ పరీక్షలో విజయాన్ని సాధించేందుకు దృఢ సంకల్పం మరియు పట్టుదల ఎంతగానో అవసరమని వివరించారు. ప్రతిదీ పెద్దగా ఆలోచించే మంత్రాన్ని పాటిస్తూ కెరీర్ లో మంచి నాయకులుగా ఎదగాలనే లక్ష్యాన్ని మదిలో పెట్టుకోవాలని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సివిల్ సర్వీసెస్ పరీక్షలకు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని, ప్రతి సంవత్సరం దాదాపు మూడు లక్షల మంది ఇంజనీర్లు పరీక్ష రాస్తున్నారని ఆయన తెలిపారు.

21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణప్రదీప్ మాట్లాడుతూ, సివిల్ సర్వెంట్స్ కు ఉన్న అధికారాన్ని వివరించారు. 2008లో కేరళలో వచ్చిన మహా వరదల్లో 2.5 లక్షల మంది ప్రజలను కేవలం 48 గంటల్లోనే సురక్షిత ప్రాంతాలకు తరలించిన ఐఏఎస్ అధికారి శ్రీ కృష్ణ తేజ గారి ఉదాహరణను ప్రస్తావిస్తూ, సమాజ సేవలో ఒక అధికారి ఎలాంటి ప్రభావాన్ని చూపగలడో వివరించారు. 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటార్ డా. భవాని శంకర్ UPSC పరీక్షపై PPT ప్రజెంటేషన్ ద్వారా అవగాహనా ఇచ్చారు . UPSC పరీక్షలో విజయం సాధించాలంటే క్రమశిక్షణ చాలా అవసరం అని అన్నారు .GNITS అల్యూమ్ని రిలేషన్స్ అండ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీన్ డా. బి. వెంకటేశులు, కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ "సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్" ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. UPSC కు సిద్ధమయ్యే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె. రమేశ్ రెడ్డి, డీన్ (అడ్మినిస్ట్రేషన్) శ్రీ జి.వి. అవధాని, వింగ్స్ మీడియా ఎడిటర్ శ్రీ గణేశ్, అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు.

## నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ పత్రిక విడుదల



**కల్హే ర్. 17. ఫిబ్రవరి ప్రజా జ్యోతి...** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం రాపర్తి గ్రామంలో శుక్రవారం 21 విఘ్నేశ్వర, గురు దత్తాత్రేయ, నందీశ్వర, శివలింగ, నవగ్రహ, ధ్వజస్థంభ, శిఖర కలశ ప్రతిష్ఠాపన మహోత్సవ ఆహ్వాన పత్రికను గ్రామ పెద్దలు విడుదల చేశారు. ఆలయ అర్చకులు కలిసి విడుదల చేశారు దైవాజ్ఞ మహా పండితులు మాట్లాడుతూ. మొదటి రోజు గణపతి పూజ, రెండవ రోజు గోపూజ కార్యక్రమంతో మొదలవుతుందన్నారు. రాపర్తి పరిసరాలు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు దైవ వేద భక్తులు పండితులు ప్రజలు అందరూ పాల్గొని నవగ్రహ విగ్ర విష్కరణ విజయవంతం చేయాలని కోరుచు .

## చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కుమిరిశెట్టి సాయిబాబా





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని అంగన్వాడి కేంద్రం లోని పిల్లలకు తన కార్యకర్తలతో కలిసి పండ్లు పంపిణి చేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.కార్యక్రమం లో భాగంగా చిన్నారులతో కలిసి కేక్ కటింగ్ చేసి శ్రీ కేసిఆర్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, దార్గుపల్లి నరేష్, సతీష్ ముదిరాజ్, జగదీశ్,డాక్టర్ సుదర్శన్, నారాయణ, రమేష్ గౌడ్,బిక్షపతి, యాదగిరి, నరేష్ సింగ్,మధు, పరమేష్,అలీం, ఖాదర్ ఖాన్, మక్ బూల్, బాలమణి,మాధవి,తాహెర్, బురాన్,సయ్యద్ అజీజ్, అబ్దుల్ అజిజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బి. ఆర్. ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు

**కొత్తపేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్**

**ప్రజా జ్యోతి ఎల్బినగర్ ప్రతినిధి :** కొత్తపేట డివిజన్లోని తెలంగాణ జాతి పిత కె. సి. ఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు తెలంగాణ ఉద్యమంలో ఏంతో కీలక పాత్ర పోషించిన ఎన్నో త్యాగాలు చేసి చావు నోట్లో తల పెట్టి తెలంగాణ స్వరాష్ట్ర సాధాన కోసం ఏంతో కృషి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు అని కొనియాడారు యావత్ బారతదేశం తెలంగాణ వైపు తిరిగి చూసేలా అభివృద్ధి చేసిన ఘనుడు కె. సి. ఆర్ జన్మదిన సందర్భంగా స్థానిక నాయకలతో కలిసి కేక్ కట్ చేసి వృక్షర్చన కార్యక్రమం నిర్వహించారు దేశం అంతట ఎక్కడ లేని విదంగా రైతు భీమా తీసుకొచన రైతు పక్షపాతి కె. సి. ఆర్ అని రానున్న రోజుల్లో యావత్ తెలంగాణ ప్రజానీకం కె. సి. ఆర్ నాయకత్వం కోసం ఎదురు చూస్తూ ఉంది అని రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అదే విదంగా గ్రేటర్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెపుతారు అని వాక్యాణించారు ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ కార్పొరేటర్ జి. వి. సాగర్, కొత్తపేట డివిజన్ బి. ఆర్. ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్



వట్నాల విశవేశ్వర్ రావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, లింగాల నిఖిల్ గౌడ్, శ్రవణ్, మల్లేపక యాదగిరి, గలయ్య, బాలాజీ, చక్రవర్తి, పద్మ, అనురాధ, వరప్రసాద్, పాండు, శశి మరియు తదితరులు పాల్గొన్నారు

## పరికి చెరువును కాపాడటానికి వెంటనే చర్యలు చేపట్టండి



**హైడ్రా కమిషనర్ కి వినతి**


**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ):** జగతగిరిగుట్ట, గాజులరామారం పరిధిలో విస్తరించి ఉన్నటువంటి పరికి చెరువును హైడ్రా కమిషనర్ గా మీరు వచ్చిన తర్వాత, అనంతరం జరిగిన సమా వేశంలో కూడా చెరువులో కబ్జాలు చేయొద్దని మీరు సూచించినప్పటికీ తిరిగి యధావిధిగా చెరువులో మట్టిపోస్తూ కబ్జా చేస్తున్నారని, ఇలానే ఇంకో నెల రోజులు సాగితే ఉన్న చెరువు మొత్తం అన్యాక్రాంతం అవుతుందని కాబట్టి వెంటనే ముందుగా చెరువు స్థలంలో ఇల్లు కట్టకుం డా, మట్టి పోయకుండా చర్యలు తీసుకోవాలని హైడ్రా ప్రజావాణిలో నేడు మరోసారి చెరువు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ ్వడం జరిగింది. హైడ్రా కమిషనర్ అధికారులను కచ్చితంగా అక్కడ నిర్మిసున్నటువంటి అక్రమ నిర్మాణా లను వెంటనే నోటీసులు పంపించి తొలగించాలని అదేవిధంగా చెరువు పరిరక్షణ కొరకు చర్యలు చేపట్ా ్టలని సూచించడం జరిగింది.వారాల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని అధికా రులను కోరడం జరిగింది. చెరువు పరిరక్షణ సమితి నాయకులు ఉమా మహేష్,సాయికుమార్పంతుల, పవన్ రెడ్డి, జంబు, భరత్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ కొలుకుల జగన్.

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ లో 60 లక్షల రూపాయలతో ప్రధాన రహదారి రోడ్డును స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లను నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరినారు. డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు జైహింద్, వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి, దత్తాత్రేయ, అంజయ్య నగర్ సొసైటీ అధ్యక్షులు శంకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు విట్టల్ ముదిరాజ్, మహేందర్ రెడ్డి, నాగరాజు, నాని, జై క్రిష్ణ, యాదగిరి, మనోజ్, రాజు, సాయిలు, ఆజం, ఖలీల్, ముంతాజ్ అలి, సంతోష్, ప్రభాకర్ విఘ్నేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## భౌరంపేట్ లో ఘనంగా మల్లికార్జున స్వామి జాతర

**ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ) :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఓకే తెలిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... స్వామి కృపతో ప్రజలం తా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సి ర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, శేఖర్ ముదిరాజ్, ఆలయకమిటీ పాల్గొన్నారు.

## ప్రభాకర్ రెడ్డి నగర్ లో ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**ఆలయ అభివృద్ధికి రూ. 50 వేలను నిర్వాహకులకు అందజేసిన బండి రమేష్**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్ రెడ్డి నగర్ లో సోమవారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ విగ్రహ ప్రతిష్ట తో పాటు ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్, తన సొంత నిధులు రూ.50 వేలు నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, అబ్దుల్ బాకీ, ఐజాచ్, శివ చౌదరి, రాజు, సుధాకర్, అరుణ్, జమీర్, వాసు, హరిప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షునిగా దాసరి ప్రసాద్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా దాసరి ప్రసాద్ ఎన్నికయ్యారు.రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లా బిఓసి మహాసభలో ఆయనను ఏకగ్రీవంగా రెండవసారిఎన్నుకున్నారు.ఈ సందర్భంగా దాసరి ప్రసాద్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నెరవేర్చి భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం కొనసాగిస్తానన్నారు.

## మోహన్ నగర్ లో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మాజీ కార్పొరేటర్ జివి సాగర్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** : తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను కొత్తపేటలోని మోహన్ నగర్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్ మాట్లాడుతూ రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి కొరకు అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు .భగవంతుడి ఆశీర్వాదం తో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తపేట డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్ జీవీ సాగర్ కొత్తపేట డివిజన్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నాల విశ్వేశ్వరరావు డివిజన్ మాజీ అధ్యక్షులు ఉదయ గౌడ్ లింగాల నిఖిల్ గౌడ్ శ్రావణ్ మల్లెపాక యాదగిరి గాలయ్య బాలాజీ చక్రవర్తి పద్మ అనురాధ వరప్రసాద్ పాండు శశి మరియు తదితరులు పాల్గొన్నారు

## సుల్తానాబాద్ లో ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు సుల్తానాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బాలాజీ రావు తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమానికి కీలక పాత్ర పోషించి తెలంగాణ ఏర్పాటుకు నిరంతరం కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రిగా రెండుసార్లు ఎన్నికై తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పాటుపడి అభివృద్ధి బాటలో తీసుకొచ్చారని తన జన్మదిన వేడుకల సుల్తానాబాద్ పట్టణంలో ఘనంగా జరుపుకోవడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బుర్ర శ్రీనివాస్ గౌడ్ తాళ్లపల్లి మనోజ్ గౌడ్ పురం రమణ అంజయ్య గౌడ్ బాబురావు సుర శ్యామ్ తిప్పారపు దయాకర్ గుబిడి శ్రీనివాస్ శంకర్ బోయిని రాజమల్లు దీకొండ భూమేష్ కలవెని సతీష్ ఎండి వాయిద్ తో పటు బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కులగణన నమోదుకు ఈనెల 28 వరకు అవకాశం

### మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ నియాజ్



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన నమోదు కు మరోసారి ఈ నెల 28 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తు ఫారాలు అందజేయవచ్చునని గతంలో నమోదు చేసుకొని వారు వివిధ కారణాల చేత అందుబాటులో లేనివారు తిరిగి నమోదు చేసుకునేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేశామని మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు స్వీకరించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

## టీబీ బాధితులకు ఉచితంగా మందులు




### పోషకాహారం కోసం నెలకు వెయ్యి రూపాయలు

### డాక్టర్ తులసి దాస్

**జమ్మికుంట, ఫిబ్రవరి17, ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కల్పించారు.. టీబీ పేషెంట్స్ తో కుటుంబ సభ్యులు సున్నితంగా ఉండాలని, ఆరు సంవత్సరాల పైబడి పొగ తాగుతు, మద్యం సేవించే వారికి స్క్రీనింగ్ చేసి తెమడ పరీక్షల నమూనా తీసుకున్నారు.. టీబీ కి మందులు పూర్తిగా ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసి దాస్ అన్నారు..వైద్యం సమయంలో పోషకాహారం కోసం ప్రతి నెల వైద్యం పూర్తయ్యే వరకు పేషేంట్ల బ్యాంకు ఖాతాలో 1000 రూపాయలు జమ చేయడం జరుగుతుందని అన్నారు..

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన సింగిల్ విండో చైర్మన్ కార్యవర్గం సభ్యులు



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** సింగిల్ విండో చైర్మన్ కార్యవర్గ సభ్యులను మరో ఆరు నెలలు రెన్యువల్ చేసిన సందర్భంగా చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ దేవర్నేని మోహన్ రావు కార్యవర్గంతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు పూల గుచ్చని అందించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ దేవర్నేని మోహన్ రావు మాట్లాడుతూ సహార సంఘాలతో రైతులకు మరింత లబ్ధి చేకూర్చేలా సేవలను అందిస్తామని చిన్న కలువల సొసైటీని అభివృద్ధి బాటలో తీసుకొస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీఈవో వడ్లకొండ రమేష్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు అన్నమనేని మాధవరావు తో పాటు పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు

## కులగణన సర్వే చేసుకొని వారికి మరోఅవకాశం..

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, ఫిబ్రవరి17, ( ప్రజా జ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో కులగణన సర్వే చేయించుకొని వారికి రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం అందిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సర్వే జరిగినప్పుడు అందుబాటులో లేని వారికి సర్వే చేసుకొనెందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోఅవకాశం అందించిందని అన్నారు. దీనికి గాను టోల్ ఫ్రీ నెం. 8712037400 కు కాల్ చేసి మీయొక్క చిరునామా తెలిపినచో సంబంధిత అధికారి ని పంపించి సర్వే నిర్వహిస్తామని కమిషనర్ మొహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 26 వరకు ఉంటుందని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలిపారు...

# రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ లో వీణాధరి విద్యార్థుల ప్రతిభ

**చొప్పదండి, ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి):** భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి గణితం, సైన్స్ టాలెంట్ టెస్ట్ లో చొప్పదండి పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచారు. ఆరో తరగతి విద్యార్థి ఎన్నం మన్విత రాష్ట్ర స్థాయిలో ఆరవ ర్యాంకు సాధించగా, నాలుగవ తరగతి విద్యార్థిని తిప్పర్తి శాంభవి, మూడవ తరగతి విద్యార్థిని దీత్యశ్రీ లు జిల్లాస్థాయి మూడవ ర్యాంకు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ తెలిపారు.పదవ తరగతి విద్యార్థిని గజవెల్లి సాహితీ, 9వ తరగతి విద్యార్థి కూన సాత్విక్, ఏడవ తరగతి విద్యార్థి ఇ. సంతోష్, ఐదవ తరగతి విద్యార్థి కౌశిక్, నాలుగో తరగతి విద్యార్థి రిషిక్, మూడో తరగతి విద్యార్థి శ్రీమాన్ లు జిల్లా కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ



ఆడిటోరియంలో అవార్డు ప్రధానోత్సవం నిర్వహించారు. విద్యార్థులు తమ అవార్డులను, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, ఏసీబీ పింగిలి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా, ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, శ్రీనివాస్ మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి ఒక ఉన్నత స్థానంలో నిలవాలంటే సంబంధిత పోటీ పరీక్షలు రాయాల్సిన అవసరం ఉందని అన్నారు. అందువల్ల విద్యార్థులను భవిష్యత్తులో రాబోయే పోటీ పరీక్షల పట్ల భయాన్ని తొలగించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే ఆలోచనలతో పలు రకాల ఒలంపియాడ్ పరీక్షలు రాసేలా విద్యార్థులను, ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలా పలువురు విద్యార్థులు జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించడం ఒక ఆనవాయితీగా మారిందన్నారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను, ఉత్తమ అవార్డులు అందుకునేలా విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను కరస్పాండెంట్ శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయునితోపాటు ఉపాధ్యాయులు ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధు సూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, దివ్య, సరిత, శ్రీనివాస్, దీపిక, సాహితీ, సౌమ్య, తేజ, సువర్ణ, లాస్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# విచారణ విచారమేనా..?

- నాలుగు రోజులుగా విచారణ పేరుతో కాలయాపన
- రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గిన అధికార యంత్రాంగం
- అధికారులు ఇలా ఉంటే... సమస్యల పరిష్కారం ఎలా... ?
- ఆస్పత్రి శుద్ధి కలేనా...?
- గోప్యంగా ఫోర్ మెన్ కమిటీ నివేదిక....
- "మామూలు"గానే విచారణ






**హుజురాబాద్, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి :** ప్రభుత్వాసుపత్రిలో అధికారులు, వైద్యులు, సిబ్బంది చేసే అక్రమాలపై ప్రజా జ్యోతి దినపత్రికలో వచ్చిన " పేరుకే పెద్దాసుపత్రి " కథనానికి స్పందించిన జిల్లా యంత్రాంగం నలుగురు సభ్యులతో కూడిన విచారణ కమిటీ వేసినప్పటికీ గత నాలుగు రోజులుగా విచారణ జరిపినప్పటికీ ఏమో జరుగుతుంది, కొంతమంది అక్రమార్కులకు వేటుపడుతుంది అనుకున్నప్పటికీ విచారమే మిగిలింది. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోవడంపై పుకార్లు షికారు కొడుతున్నాయి. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గారో... మామూలుగానే తీసుకున్నారో.. అర్థం కావడం లేదు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన, అక్రమాలకు పాల్పడిన అధికారులు, వైద్యులు, సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హుజురాబాద్ లో సర్వత్ర విమర్శలకు తావిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే అవినీతిని నివారించాల్సిన అధికారులే వారికి వత్తాసు పలుకుతూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నాలుగు రోజులుగా విచారణ పేరుతో కాలయాపన చేస్తూ, అవినీతి అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లో ఆంతర్యం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆస్పత్రిలోని సిబ్బందిని గత నాలుగు రోజులుగా విచారణ పేరుతో జిల్లా కేంద్రానికి పిలిపించి విచారణ జరిపినట్లు తెలిసింది. ఆ విచారణలో ఏం తేలిందో... అవినీతికి పాల్పడిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో... నేటికీ తెలియ రావడం లేదు. అవినీతికి పాల్పడిన అధికారిపై చర్యలు తీసుకోకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారో తెలియడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించే డాక్టర్లతోపాటు మిగిలిన సిబ్బంది కూడా ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించినప్పటికీ ఇక భవిష్యత్తులో కూడా ఎలాంటి మార్పు ఉండదని చర్చ జరుగుతుంది. ఒకప్పుడు రాష్ట్రంలోనే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఒక మంచి గుర్తింపు ఉన్నప్పటికీ, ప్రస్తుతం స్థాయి దిగజారిపోతుందని తెలుస్తుంది. ఇక్కడి అధికారులు సిబ్బంది ఎన్ని తప్పులు చేసినా శిక్షించాల్సిన అధికారులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇక వారు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది. ఇదిలానే జరిగితే భవిష్యత్తులో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేవారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. ఇప్పటికే చాలా ప్రైవేట్ ఆస్పత్తులు ప్యాకేజీలు పెడుతూ రోగులను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన ప్రయోజనం లేదని ప్రజలు భావిస్తే సామాన్యునికి న్యాయం ఎలా జరుగుతుందో చెప్పాలంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. శిక్షించే స్థానంలో ఉన్న అధికారులు కూడా రాజకీయ నాయకులకు ఒత్తిళ్లకు తలగుతే సామాన్యులకు న్యాయం ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటే ప్రజల్లో ప్రభుత్వం పై ఉండే నమ్మకం మరింత పెరుగుతుంది. ఆస్పత్రిలో విధులు నిర్వహించే అధికారంతో పాటు సిబ్బంది కూడా ఇకమై తప్పు చేయాలంటే భయపడతారని పలువురు భావిస్తున్నారు. ఏదేమైనాప్పటికీ విచారణ పూర్తి అయిన తర్వాత అక్రమార్కుల పై ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సిందే.

**– "మామూలు" గానే విచారణ**

ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ కమిటీ "మామూలు"గానే విచారణ చేసిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాలుగు రోజుల పాటు విచారణ పేరుతో కాలయాపన చేస్తూ అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు బాహాటంగానే చర్చిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**– ఆసుపత్రి శుద్ధి కళేనా... ?**

ఆసుపత్రిలో కొన్ని రోజులుగా జరుగుతున్న అవినీతి అక్రమాలను బయటపెట్టి బాధ్యులను శిక్షిస్తారని భావించిన ప్రజలకు నిరాశే ఎదురైంది. గత కొన్ని రోజులుగా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి చికిత్సలు చేయకుండా ఏ వ్యాధిగ్రస్తుడైన ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాలని సిబ్బంది సూచిస్తూ వారి జేబులను కొల్లగొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంపై పలువురు అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు వారిపై చర్యలు తీసుకునేందుకు జంకుతున్నారు. అధికారం బలం, అంగ బలం ఉన్నందువల్లే వారిపై ఎలాంటి చర్యలు ఉండడం లేదని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు.

**– గోప్యంగా ఫోర్ మెన్ కమిటీ నివేదిక**

జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ ఆసుపత్రి పై నలుగురు వ్యక్తులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఆ విచారణ కమిటీ ఎవరెవరిని విచారించారో... ఆ విచారణలో ఏం తేలిందో... అనే విషయాలను గోప్యంగా ఉంచుతుంది. నాలుగు రోజులపాటు విచారణ చేసిన అధికారులు విచారణ నివేదికను గోప్యంగా ఉంచడంలో ఆంతర్యం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. విచారణ వివరాలను బయట పెట్టకుండా, అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తుండడం పట్ల పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రం నాలుగు నాలుగు రోజులపాటు చేసిన విచారణ నివేదికతో పాటు, అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్..!

### జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం కృషి చేయాలి..

### టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య.

**జమ్మికుంట, ఫిబ్రవరి17, ( ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మాత్రమేనని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలు,సంక్షేమంపై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం రాష్ట్రవ్యాప్తంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోగానీ,దేశంలో గానీ జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో




239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, కార్యదర్శి జగదీష్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, జిల్లా కార్యదర్శి సైదులు జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్ నరేష్ నరసింహారెడ్డి ఆంజనేయులు లక్ష్మణ్ భరత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మార్చి నెలాఖరు నాటికి ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని, నియోజకవర్గ మహాసభలు పూర్తి చేసి ఏప్రిల్ మొదటివారంలో జిల్లా మహాసభలు జరపాలని సమావేశం తీర్మానించింది...

## రాష్ట్రస్థాయి కుంపు,కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ...




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కుంపు,కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 16వ తేదీ ఆదివారం సిరిసిల్లలో జరిగిన ఫస్ట్ రాష్ట్రస్థాయి కుంపు, కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో జి రిషి వర్ధన్,జి హర్షవర్ధన్ కట, స్పారీ విభాగంలో బంగారు, రజత పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు....






**– కెసిఆర్ కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలతో పాటు హోమం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలు లెక్క చేయకుండా ఢిల్లీతో పోట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్ గడిచిన 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఏదోరకంగా ప్రభుత్వ సాయం అందేలా చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల అభిమానాన్ని గెలుపొందారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం మరోసారి కెసిఆర్ పాలన కోసం ఎదురుచూస్తుందని, రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారం చేపడుతుందని ఆశాభావాని వ్యక్తం చేశారు. కాగాకెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సతీమణి శాలిని రెడ్డి, కూతురు శ్రీనిక రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, అపరాధ ముత్యం రాజు, కే సి రెడ్డి లావణ్య, రమాదేవి, కొండ్ర నరేష్, ప్రతాపకృష్ణ, ఇమ్రాన్, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**– కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని సుదర్శన హోమం...**

కెసిఆర్ జన్మదినం పురస్కరించుకొని హైదరాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుదర్శన హోమం నిర్వహించారు. వేద పండితులచే మంత్రోచ్చరణల మధ్య పెద్ద ఎత్తున హోమం నిర్వహించారు. అలాగే కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు.

# ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల నాయకులు
స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేద్దాం
ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలం
రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే





**కల్లూరు ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రం మెయిన్ సెంటర్ నందు తెలంగాణ రాష్ట్ర సాధకుడు జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు,మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి రాష్ట్ర సాధకుడు కెసిఆర్ 10 సంవత్సరాల పరిపాలన దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థానంలో ఉంచారని అన్నారు.మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి బి.ఆర్.ఎస్ పార్టీని అగ్రస్థానంలో ఉంచాలని కోరారు. రాబోయే రోజుల్లో మరల కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ 100 సీట్లతో అధికారములోకి రానుందని,ప్రజలే కోరుకుంటున్నారని అన్నారు.ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇటు ప్రజలను, రైతులను మోసం చేసి సంవత్సరం కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ సందర్భంగా కెసిఆర్ జన్మదినమును పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు,మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు,కాటమనేని వెంకటేశ్వరరావు,కొత్తపల్లి వెంకటేశ్వర్లు,గొల్లమందల ప్రసాద్, కుక్కా అంజన్ రావు,నందిగం ప్రసాద్,గంగవరపు శ్రీనివాసరావు,మేకల కృష్ణ,సిహెచ్ కిరణ్,జక్కంపూడి కిషోర్, వల్లభనేని రవి,బొక్క వెంకటేశ్వర్లు, పెద్ద బోయిన నారాయణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పిల్లల ప్రతిభకు పట్టం కట్టిన వేమన పద్య గళార్చన.

శతక పద్యాలతో వేమన,సిపి.బ్రౌన్‌లకు
నివాళి ఘటించిన విద్యార్థులు





**సత్తుపల్లి ఫిబ్రవరి17 ప్రజా జ్యోతి. :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి మండలానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 200మంది విద్యార్థులు ఏకగళంతో చూడకుండా 100 వేమన పద్యాలను పఠించి,తెలుగు భాషలో తమకు గల ప్రతిభను ప్రదర్శించి ప్రశంసలు పొందారు. సోమవారం జేవీఆర్ డిగ్రీ కళాశాల వేదికగా గార్లపాటి, బొల్లేపల్లి స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగు శాఖ,ఆషా స్వచ్ఛంద సంస్థ,లైవ్ స్వచ్ఛంద సంస్థ, సృజన,మండల విద్యా శాఖల సహకారంతో వేమన శతక పద్య గళార్చన జరిగింది. అరగంట సేపు విద్యార్థులు వంద వేమన పద్యాలను చూడకుండా చదివి తెలుగు భాషలో తమకు గల ప్రతిభను ప్రదర్శించి ఆహూతుల అభినందనలను కరతాళ ధ్వనుల మధ్య అందుకున్నారు.అనంతరం జేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.గోపి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యార్థికారి ఎన్. రాజేశ్వరరావుమాట్లాడుతూ విద్యార్థులలో తెలుగు భాషపట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న నిర్వాహకులను,సహకరిస్తున్న సంస్థలను అభినందించారు.కేవలం మూడు నెలల వ్యవధిలో విద్యార్థులను తీర్చిదిద్దినఉపాధ్యాయులను,పాఠశాలలయాజమాన్యాలను అభినందించారు.డాక్టర్ ఎన్.గోపీ మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం నుండే సామాజిక స్పృహను, నైతిక విలువలను,జ్ఞాపక శక్తిని పెంపొందించు కోవడానికి వేమన శతకం ఉపకరిస్తుందన్నారు.ఆషా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సత్తుపల్లి పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద బాబు అద్భుతమైన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం కలిగించింది అన్నారు. శాసన సభ్యురాలు డాక్టర్ మట్టారాగమయి దయానంద్ తరపున విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలు,పాఠశాలలకు జ్ఞాపికలు అతిథుల చేతుల మీదు గా అందచేసారు.ఈ కార్యక్రమంలో జిల్లాలో ఇతర ప్రాంతాలు తిర్మలాయపాలెం మండలం కాకార వాయి ఉన్నత పాఠశాల,కల్లూరు ఎన్ ఎస్ పి పాఠశాల విద్యా ర్ధులతో పాటు సత్తుపల్లి మండలం నుండి పాల్గొన్న ప్రభుత్వ బాలుర హైస్కూల్, ఎన్టీఆర్ నగర్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ పాత సెంటర్, డాక్టర్ కెకెఆర్.గౌతమ్ స్కూల్, వివి.విద్యాలయం, కేపీఆర్.గౌతమ్ స్కూల్, విశ్వశాంతి విద్యాలయం మరియు టాలెంట్ స్కూల్ పాఠశాలలను నిర్వాహకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామకృష్ణ,మధుసూదనరాజు,కిషోర్ రెడ్డి,నాగేశ్రరావు,జేవీఆర్ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పూర్ణచంద్రరావు, విశ్రాంత ఉపాధ్యాయులు కళ్యాణశర్మ, అయ్యదేవర శేషగిరిరావు,మాలతి, కళ్యాణ శర్మ,మల్లికార్జునరావు, రమణమూర్తి, స్వచ్ఛంద సంస్థల నుండి గట్టె వాసు,గంద్ర కిషోర్ కుమార్ రెడ్డి, దొడ్డా కృష్ణయ్య,పసుపులేటి నాగేశ్వరరావు,పల్లం పిచ్చయ్య,కాశీం, ఎన్.ప్రసాద్ కళాశాల సిబ్బందిపాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రాంతానికి అన్ని రంగాలలో జరుగుతున్న అన్యాయాలను చూసి తట్టుకోలేక కేసీఆర్ మహోద్యమాన్ని నిర్మించి 70ఏళ్ల ప్రజల కలను నిజం చేశారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు .తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఎంపీ రవిచంద్ర బంజారాహిల్స్ లోటస్ పాండ్ పార్కులో సోమవారం ఉదయం 3 మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేసీఆర్ 10ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెంది బంగారుమయంగా రూపుదాల్చిందని వివరించారు.సుమారు 500పైగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మహానేత కేసీఆర్ అని ఎంపీ వద్దిరాజు ప్రస్తుతించారు.గోదావరి- కృష్ణా జలాలను అనుసంధానం చేసి బీడు భూములను ఆకుపచ్చగా తీర్చిదిద్దారని, సస్యశ్యామలం గావించారని,30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 3కోట్ల మెట్రిక్ టన్నుల దిగుబడికి చేరవేశారన్నారు. హరితహారం,మాజీ ఎంపీ సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా 300కోట్లకు పైగా మొక్కల్ని నాటి పచ్చదనాన్ని,అడవులను బాగా పెంచడం జరిగిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈవిధంగా కేసీఆర్ గారు ప్రతి ఏటా తన పుట్టినరోజులు ఘనంగా జరుపుకుంటూ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా "జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ గారు జిందాబాద్", "హ్యాపీ బర్త్ డే కేసీఆర్ గారు హ్యాపీ బర్త్ డే హ్యాపీ బర్త్ డే","లాంగ్ లివ్ లాంగ్ లివ్ కేసీఆర్ గారు లాంగ్ లివ్ ","జై కేసీఆర్ జైజై కేసీఆర్"అంటూ పెద్ద పెట్టున నినాదా లిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండ్లపల్లి శేషగిరిరావు, జెన్నాయికోడే జగన్మోహన్, యాదయ్య యాదవ్, జెన్నాయికోడే చంద్రశేఖర్,బొమ్మరాతి వేణుకుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణా ఆత్మ గౌరవం కే.సి.ఆర్ - గుండాల కృష్ణ



యస్.బి.ఐ.టి. లో మొక్కలు నాటి ఉద్యమ నేత జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మలిదశ తెలంగాణా ఉద్యమ నేత, రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అయిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు జన్మదినం సందర్భంగా స్థాయిన యస్.బి.ఐ.టి. కళాశాల విద్యార్థుల సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నిలిపి అసాధ్యమనుకున్న రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసిన కే.సి.ఆర్. మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని కృష్ణ కోరారు. తన ప్రాణాలను సైతం లెక్కించక సాధించిన తెలంగాణా రాష్ట్రం దేశ రాజకీయాలలో పెను మార్పులు తీసుకువచ్చిందని వారు గుర్తు చేసారు.కే.సి.ఆర్. పాలనా కాలం రాష్ట్ర నిర్మాణంలో సువర్ణక్షరాలతో లిఖించదగినదని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. రైతులు, విద్యార్థులు మరియు మహిళలు కే.సి.ఆర్. పాలనలో బంగారు తెలంగాణాకు సాక్షులు అని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. అనంతరం కళాశాల ఆవరణలో జరిగిన జన్మదిన వేడుకలలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో మొక్కలు నాటి, కేక్ కట్ చేసి కే.సి.ఆర్. పై అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి





జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఖమ్మంలోని గ్లోరీ జీసస్ సోషల్ సర్వీస్ సొసైటీ వర్క్ అసోసియేషన్ డైరెక్టర్ డి. గంగయ్య తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహించుటకు ప్రభుత్వ ఆధీనంలో నిరుపయోగంగా ఖాళీగా ఉన్న భవనాన్ని కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన ఎం. సీత పేదరికంలో ఉన్న తనను ఖమ్మం దగ్గరలో ఉన్న బీసీ గురుకులంలో స్వీపర్ పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిబిసిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలోని బి. విజయ, బచ్చోడు గ్రామ ప్రాథమిక పాఠశాలలో 7.5 లక్షలు ఖర్చుచేసి టాయిలెట్ల రిపేర్లు, కరెంట్ నీటి వసతి కోసం పనులు చేశామని, తమకు అడ్వాన్స్ 25 వేలు మినహా ఏ బిల్లు రాలేదని, తమకు త్వరగా బిల్లులు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు.



**సత్తుపల్లి ఫిబ్రవరి17 ప్రజా జ్యోతి. :** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి ఒక్కరిని ఒకరు తినిపించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, దొడ్డ శంకర్రావు,కాల్నేని వెంకటేశ్వరరావు, అమరవరపు కృష్ణారావు, మాధురి మధు, ఆయుబ్ పాషా, వనమా వాసు, మల్లూరి అంకమ్మరాజు, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఈనెల 21న హమాలీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.



పోస్టర్ ఆవిష్కరణ: టియుసిఐ .

**సత్తుపల్లి ఫిబ్రవరి17 ప్రజా జ్యోతి. :** ఈనెల 21న ఖమ్మం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సత్తుపల్లి సివిల్ సప్లై కార్మికులతో ప్రచారం చేసి పోస్టర్లు సోమవారం ఆవిష్కరణ చేసినారు.

ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ)జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 3 లక్షల పైగా వివిధ రంగాలలో హమాలీ అండ్ మిల్ కార్మికులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుపుతున్న పాలకులు నేటికి ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించకపోవడం వల్ల పాలకుల నిర్లక్ష్యం అర్థం అవుతుందని ,కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమదోపిడికిగురవుతున్నారని, అంతేకాకుండా కార్మికుల యొక్క వేతన ఒప్పందాలు వ్యాపార దయాదాక్షిణ్యలపై ఆధారపడి ఉన్నాయని, పని భద్రత హక్కులు లేకపోవడం వల్ల చాలా దయానియమైన స్థితిలో కార్మికుల జీవిస్తున్నారని వారు అన్నారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, చట్టబద్ధహక్కులు కల్పించాలని,అనేక పోరాటాలు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చిన గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం మంత్రులకు,ఎమ్మెల్యేలకు అధికారులకు దృష్టికి తెచ్చిన పట్టించుకోలేదని, కాంగ్రెస్ అధికారాల్లోకి వస్తే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానాలు ఇవ్వటం జరిగిందని,అంతేకాకుండా హమాలీ అండ్ మిల్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి దాని ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కనీస వేతనాలు నేటి ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవాలను సవరిస్తామని అనేక సభలలో ప్రస్తావించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సరం కాలం అధికారం పూర్తవుతున్న నేటికీ హమాలీలను పట్టించుకునే పరిస్థితి లేదని వారు అన్నారు. హమాలీల హక్కుల కోసం, హమాలి అండ్ మిల్ వర్కర్స్ సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 21న ఖమ్మంలో జరుగు రాష్ట్ర మహాసభకు హమాలీ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో హమాలీలు బిచ్చాలు,కృష్ణ,రమేష్ వెంకటేశ్వరరావు,అత్తవాలి రాజు,వీరయ్య,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్.



**కారేపల్లి, ఫిబ్రవరి17,ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన రెడ్డి బోయిన తిరుపతిరావు - మల్లిక ల కూతురు శ్రీహారిక - సతీష్ యాదవ్ ల వివాహవేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో యాదవ సంఘాల గ్రూపుల రకాలు గురించి చర్చించగా అఖిల భారత యాదవ మహాసభ 1924లో యాదవ మేధావులతో, స్వాతంత్రం రాకముందే ఏ సంఘాలు పుట్టకముందే కేవలం అఖిల భారత యాదవ మహాసభ ఒక్కటే స్థాపించబడిందని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎక్కడ చూసినా విస్తరించిందని, అఖిల భారత యాదవ మహాసభ జండా క్రింద ఈనాడు ఉత్తర భారత దేశంలో ప్రభంజనం సృష్టిస్తున్నాయని, మంత్రులు, ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులుగా పని చేశారని, అయితే ఈనాడు కొంతమంది స్వార్థం కోసం కొత్త సంఘాలు పెట్టుకుంటున్నారని, ఒకప్పుడు వాళ్లు కూడా అఖిల భారత యాదవ మహాసభ జెండా కిందనే తిరిగారని, ఏదో ఒక రోజు మళ్ళీ ఆ జెండా కిందికే రావాల్సిన అవసరం ఉంటుందని నాయకులు వ్యాఖ్యానించారు. అఖిల భారత యాదవ మహాసభను అవహేళన చేయాలని ప్రయత్నిస్తే దానికి తగిన మూల్యం కూడా చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, బండారు ప్రభాకర్, పుట్ట ఉపేందర్, దేగల ఉపేందర్ మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు, దాసరి లింగమల్లు, మారబోయిన రాము యాదవ్, మద్దె బోయిన రమేష్, యాదవ సంఘం నాయకులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.




# బాలకృష్ణ మిస్సయిన మల్టీస్టారర్స్

తెలుగునాట అసలు సిసలు మల్టీస్టారర్స్ అంటే యన్టీఆర్ – ఏయన్నార్ కాంబినేషన్ లోనూ, తరువాత శోభన్ బాబు – కృష్ణ కలయికలోనూ రూపొందాయని చెప్పొచ్చు. ఆ తరువాత సమాన స్థాయి కలిగిన స్టార్స్ ఎవ్వరూ తెలుగు చిత్రాల్లో కలసి నటించలేదు. దాదాపు 37 ఏళ్ళ తరువాత జూ.యన్టీఆర్ రామ్ చరణ్ వంటి టాలీవుడ్ టాప్ స్టార్స్ కలసి నటించిన 'ట్రిపుల్ ఆర్' తోనే అసలైన మల్టీస్టారర్ వెలుగు చూసింది. అయితే ఒకానొక దశలో సూపర్ స్టార్ గా సాగుతున్న బాలకృష్ణ తనకు అన్ని విధాలా నాగార్జున పోటీదారుడు కావాలని కోరుకున్నారు. దాంతో కొందరు నిర్మాతలు బాలకృష్ణ– నాగార్జున కాంబోలో మల్టీస్టారర్ నిర్మించాలనీ ఆశించారు. ముఖ్యంగా 'గుండమ్మ కథ' ను రీమేక్ చేయాలని భావించారు. అయితే ఎందువల్లో అది కార్యరూపం దాల్చలేదు. కారణాలు ఏవైనా చిరంజీవి బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ తరంలో ఎవరూ మరొకరితో కలసి నటించలేదు. అంతే కాదు తమ తరువాతి తరం స్టార్స్ తోనూ చిరంజీవి, బాలకృష్ణ కలసి నటించక పోవడం గమనార్హం! వెంకటేశ్ మాత్రం మహేశ్ తో కలసి 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'లో నటించారు. అదలా ఉంచితే బాలకృష్ణతోనూ మహేశ్ బాబు నటించే ఓ సినిమాకు ప్రయత్నాలు సాగాయట! ఆ ట్రయల్స్ వేసింది మరెవరోకాదు మహేశ్ కు 'పోకిరి'తో ఇండస్ట్రీ హిట్ అందించిన డైరెక్టర్ పూరీ జగన్నాథ్ మహేశ్ తో 'బిజినెస్ మేన్' అనే మరో మాస్ మసాలా చిత్రాన్ని కూడా తెరకెక్కించారు పూరి. ఆ తరువాత బాలకృష్ణ హీరోగా 'పైసా వసూల్' అనే సినిమానూ రూపొందించారు జగన్నాథ్. ఈ నేపథ్యంలోనే బాలయ్య, మహేశ్ కాంబోలో ఓ కథను రూపొందించి తెరకెక్కించే ప్రయత్నం చేశారు పూరి. ఆయన దర్శకత్వంలో నటించడానికి బాలయ్య, మహేశ్ ఇద్దరూ ఓకే చెప్పినట్టు సమాచారం. కాకపోతే, ఇద్దరు స్టార్స్ కు తగ్గ సబ్జెక్ట్ ను తయారు చేయడంలో పూరి విఫలమయ్యారు. అలా బాలయ్య, మహేశ్ కాంబో వెలుగు చూడలేకపోయింది. గతంలోనూ బాలయ్య 'ఆదిత్య 369'లో తెనాలి రామకృష్ణ పాత్రకు కమల్ హాసన్ అయితే బాగుంటుందని మేకర్స్ భావించారట. అయితే అప్పట్లో అటు కమల్ హాసన్, ఇటు బాలయ్య తమ చిత్రాలతో బిజీగా ఉండడం వల్ల డేట్స్ అడ్జెస్ట్ కాలేదు. ప్రస్తుతం రజనీకాంత్ 'జైలర్–2'లో బాలకృష్ణ ఓ కీ రోల్ లో కనిపించనున్నారని వినిపిస్తోంది. అదే నిజమైతే బాలయ్య మొదటిసారి ఓ టాప్ స్టార్ తో కలసి నటించిన మల్టీస్టారర్ ను చూడవచ్చు.

# శివకార్తికేయన్ కొత్త సినిమాకు అదిరిపోయే టైటిల్ ఫిక్స్

శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన కొత్త సినిమా టైటిల్ ప్రకటనతో పాటు అదిరిపోయే గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. మావీరన్, అయలాన్, అమరన్ చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టిన శివ కార్తికేయన్. ఇప్పుడు మరో భారీ విజయంపై కన్నేశాడు. తన కెరీర్‌లో 23వ చిత్రాన్ని ఏఆర్.మురుగదాస్ తెరకెక్కిస్తున్నాడు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ టైటిల్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తమిళ అభిమానులకు విపరీతంగా కనెక్ట్ అయ్యేలా ఈ చిత్రానికి మదరాసి అనే టైటిల్‌ను మేకర్స్ ఫిక్స్ చేశారు. తాజాగా విడుదలైన గ్లింప్స్ కూడా పవర్‌ఫుల్ యాక్షన్ ఎపిసోడ్స్‌లతో ఉంది. మదరాసి చిత్రంలో శివ కార్తికేయన్ పవర్‌ఫుల్ పోలీస్ అధికారిగా నటిస్తున్నట్లు తెలిసింది. కాగా నటి రుక్మిణి వసంత్ నాయకిగా నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే పూర్తి అయ్యింది. శ్రీ లక్ష్మి మూవీస్ బ్యానర్‌పై శ్రీ లక్ష్మి ప్రసాద్, సుందర్‌రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సమ్మర్‌లో ఈ చిత్రం విడుదల కానుంది.




# సొంత ఇల్లు కట్టుకున్నప్పుడు కూడా ఇంత ఆనందం కలగలేదు..




స్టార్ హీరో సూర్య ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నాడు. చివరిగా కంగువ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆ ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. దాంతో ఇప్పుడు సూర్య నెక్ట్స్ సినిమా పై అభిమానులు భారీ హైప్ క్రియాట్ అయ్యింది. ప్రస్తుతం దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తున్న సూర్య 44 లేదా.. రెట్రో చిత్రంలో సూర్య ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే పూర్తయింది. ఈ సినిమాను మే 1న కార్మిక దినోత్సవం సందర్భంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆ సినిమా తర్వాత, దర్శకుడు, నటుడు ఆర్.జె. బాలాజీ దర్శకత్వం వహిస్తున్న సూర్య 45వ చిత్రంలో నటిస్తున్నాడు. ఇదిలా ఉండగా, నటుడు సూర్య అగరం ఫౌండేషన్ అనే విద్యా స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా నిన్న(ఆదివారం) చెన్నైలో అగరం ఫౌండేషన్ కొత్త కార్యాలయం ప్రారంభోత్సవానికి సూర్య హాజరయ్యారు. విద్య, దాని గొప్పతనం గురించి సూర్య చాలా అద్భుతంగా మాట్లాడారు. సూర్య కామెంట్స్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. కొత్త కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి హాజరైన సూర్య మాట్లాడుతూ. "నేను నా సొంత ఇల్లు కట్టుకున్నప్పుడు కూడా ఇంత ఆనందాన్ని ఎప్పుడూ అనుభవించలేదు. కానీ ఈ కొత్త కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరుకావడం నాకు చాలా సంతోషంగా ఉంది. అలాగే, నేను ఈ భవనాన్ని విరాళాల డబ్బుతో నిర్మించలేదు, నా సినిమాల ద్వారా వచ్చిన ఆదాయంతో ఈ కొత్త కార్యాలయాన్ని నిర్మించాను. దాతలు ఇచ్చే డబ్బు పూర్తిగా విద్యకే ఖర్చు అవుతుందని సూర్య అన్నారు.

# ఎన్టీఆర్ పోస్ట్‌పై బ్రహ్మీ ఫన్నీ రిప్లే



హాస్య బ్రహ్మ బ్రహ్మానందం ప్రధాన పాత్రలో నటించిన సినిమా బ్రహ్మ ఆనందం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గత శుక్రవారం బ్రహ్మ ఆనందం సినిమా విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మ ఆనందం' అనే చిత్రం వచ్చింది. ఈ సినిమాను ప్రేమికుల దినోత్సవం రోజున (ఫిబ్రవరి 14న) విడుదల చేశారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హెూలక్కల్ కీలక పాత్రల్లో కనిపించారు. ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా బ్రహ్మానందం, అలాగే గౌతమ్, వెన్నలకిషోర్ తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని చూసిన ప్రేక్షకులు అంటున్నారు. కామెడీ సీన్స్ లోనే కాదు ఎమోషనల్ సన్నివేశాల్లోనూ చక్కగా నటించి మెప్పించారు అని కొనియాడుతున్నారు. ప్రేక్షకులు మాత్రమే కాదు సినీ సెలబ్రెటీలు కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ కూడా బ్రహ్మానందం సినిమాను ప్రశంసించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆయన ఓ పోస్ట్ షేర్ చేశారు. సినిమా గురించి పాజిటివ్ విషయాలు వింటున్నాను.



# బాలీవుడ్‌లో కేక పుట్టిస్తోన్న రశ్మిక!

ఎన్ని చెప్పినా సక్సెస్ ఇచ్చే కిక్కే వేరబ్బా! ప్రస్తుతం వరుస విజయాలతో కన్నడ భామ రశ్మిక మందణ్ణ బాలీవుడ్ లో కవాతు చేస్తోంది. రశ్మిక నాయికగా రూపొందిన తాజా హిందీ చిత్రం 'ఛావా' టాక్ ఎలా ఉన్నా భారీ వసూళ్ళు చూస్తోంది. దాంతో రశ్మిక కిట్ లో మరో హిట్ పడ్డట్టే! ఈ సినిమాకు ముందు రశ్మిక నటించిన 'ఏనిమల్' హిందీ చిత్రం బంపర్ హిట్ గా నిలచింది. ఇక 'పుష్ప–2' హిందీలో డబ్ అయి అక్కడా జయకేతనం ఎగురవేసింది. అలా వరుసగా మూడు బంపర్ హిట్స్ కొట్టేసిన రశ్మిక హిందీలో 'హ్యాట్రిక్' సొంతం చేసుకుందన్న మాట! ఇలా సౌత్ లాంగ్వేజెస్ లో సినిమాలు చేస్తూనే ఉత్తరాదిన కూడా విజయకేతనం ఎగరేసిన కన్నడ భామల్లో బి.సరోజాదేవి తరువాత రశ్మికనే ఆ స్థాయి సక్సెస్ సాధించిందని చెప్పవచ్చు. కన్నడసీమలో పుట్టిన భామలు, ఆ ప్రాంతానికి చెందిన ముద్దుగుమ్మలు సైతం బాలీవుడ్ ను ఛమ్ చిక ఛమ్ ఆడించిన వారున్నారు. అలాంటి వారిలో ఐశ్వర్యారాయ్ బచ్చన్‌ను ముందుగా చెప్పుకోవాలి. ఈ మంగళూరు బ్యూటీ తమిళ చిత్రం 'ఇరువర్'తో పరిచయమైనా, బాలీవుడ్ బాట పట్టాకే బంపర్ హిట్స్ సొంతం చేసుకుంటూ సాగారామె. కొన్ని తెలుగు చిత్రాల్లోనూ మురిపించిన పొడుగుకాళ్ళ సుందరి శిల్పాశెట్టి సైతం మంగళూరు ముద్దుగుమ్మనే. ఆమె కూడా ఉత్తరాదిన సక్సెస్ రూటులో సాగిపోయారు. జెనీలియా డిసౌజా ముంబైలోనే కన్ను తెరచినా ఆమె కన్నవారు కన్నడనేలకు చెందినవారే! అలా ఆమె కూడా మంగళూర్ బ్యూటీ అని చెప్పొచ్చు. దీపికా పదుకొణే 'ఓం శాంతి ఓం' హిందీ చిత్రంతో బాలీవుడ్ కు పరిచయం అయ్యాక అక్కడే తన లక్ టెస్ట్ చేసుకుంటూ ఆమె కూడా వరుస విజయాలు చూశారు. ప్రస్తుతం బాలీవుడ్ టాప్ ఫైవ్ హీరోయిన్స్ లో తనకంటూ ఓ స్థానం సంపాదించారు దీపిక. సౌత్ లో ఒకప్పుడు టాప్ హీరోయిన్ గా వెలిగి, తరువాత తమిళనాడు ముఖ్యమంత్రి అయిన జయలలిత కూడా కన్నడనాటనే జన్మించారు. ఆమె మాతృభాష తెలుగు కావడం విశేషం! ఈమె కూడా ధర్మేంద్ర సరసన 'ఇజ్జత్' అనే సినిమాలో నటించి మురిపించారు. వీరందరి కన్నా మిన్నగా దక్షిణాది భాషల్లో నటిస్తూనే ఉత్తరాదిన సైతం తనదైన బాణీ పలికించిన కన్నడ నాయికగా బి.సరోజాదేవినే చెప్పుకోవాలి. "పైగామ్, ససురాల్, ఓపెరా హౌస్, హాంగ్ కాంగ్, ప్యార్ కియా తో డర్నా క్యా, బేటీ బేటే, దూజ్ కా చాంద్, ప్రీత్ న జానే రీత్, దిల్వార్, హరి దర్శన్" వంటి సినిమాల్లో బి.సరోజాదేవి నటించారు. అప్పటి టాప్ స్టార్స్ అయిన దిలీప్ కుమార్, రాజ్ కుమార్, రాజేంద్ర కుమార్, షమ్మీకపూర్, అజిత్ వంటి వారితో కలసి నటించారామె. సరోజాదేవి తరువాత అలా సాగుతున్న కన్నడ సుందరిగా ఇప్పుడు రశ్మిక నిలిచారు. సల్మాన్ ఖాన్ హీరోగా తెరకెక్కుతోన్న 'సికందర్'లోనూ 'థామ' అనే మరో హిందీ చిత్రంలోనూ రశ్మిక నటిస్తున్నారు. ఇవి కాకుండా శేఖర్ కమ్ముల 'కుబేర', రాహుల్ రవీంద్రన్ 'ద గర్ల్ ఫ్రెండ్' కూడా హిందీలో అనువాదమవ్వనున్నాయి. మరి ఈ చిత్రాలతో రశ్మిక ఏ లాంటి సక్సెస్ సొంతం చేసుకుంటారో చూడాలి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967